నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
కర్నూలు | నంద్యాల
గురువారం | 13 మార్చి 2025 పేజీలు 8




### భవన నిర్మాణానికి
# 24 గంటల్లో అనుమతులు

- ప్రాంతీయ పట్టణ ప్రణాళిక జోనల్ డిప్యూటీ డైరెక్టర్ విజయ భాస్కర్
- నూతన మార్గదర్శకాల పై సిబ్బందికి అవగాహన సదస్సు
- హాజరైన ఉమ్మడి జిల్లా పట్టణ ప్రణాళిక అధికారులు, కార్యదర్శులు

2లో



సమావేశంలో మాట్లాడుతున్న ప్రాంతీయ పట్టణ ప్రణాళిక జోనల్ డిప్యూటీ డైరెక్టర్ విజయ భాస్కర్


జిల్లా కలెక్టర్ రాజకుమారికి వినతిపత్రం అందజేస్తున్న వైయస్సార్‌సీపీ మాజీ ఎమ్మెల్యేలు

- వైసీపీ ఆధ్వర్యంలో యువతపోరు

**నంద్యాల కల్చరల్, మేజర్‌న్యూస్ :** వైయస్సార్‌సీపీ అధ్యక్షుడు మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్‌రెడ్డి ఆదేశాలతో రాష్ట్రంలోని అన్ని నియోజకవర్గాలలో జిల్లా కేంద్రాలలో కేంద్రాలలో యువత పోరు కార్యక్రమాన్ని చేపట్టారు. బుధవారం నంద్యాల కేంద్రంలో వైయస్సార్ నంద్యాల జిల్లా అధ్యక్షుడు మాజీ ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డి అధ్యక్షతన నంద్యాల జిల్లా పరిధిలోని అన్ని నియోజకవర్గాల ఇన్‌చార్జిలు,

మిగతా 2లో

### కూటమి ప్రభుత్వంలో
# విద్యార్థుల జీవితాలతో చెలగాటం



కలెక్టర్ కార్యాలయం వరకు యువత పోరులో భాగంగా ర్యాలీగా వెళ్తున్న వైయస్సార్‌సీపీ నేతలు

**కర్నూలు స్పోర్ట్స్, మేజర్ న్యూస్ :** కూటమి ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలతో అన్ని వర్గాల ప్రజలు ఇప్పటికే మోసపోయారని కర్నూలు జిల్లా వైకాపా అధ్యక్షుడు,మాజీ ఎమ్మెల్యే ఎస్వి మోహన్‌రెడ్డి అన్నారు. బుధవారం వైకాపా రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు నగరంలోని ధర్నా చౌక్ నుంచి కలెక్టరేట్ వరకు యువత పోరు ర్యాలీ కార్యక్రమాన్ని మంత్రాలయం ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి , ఆలూరు ఎమ్మెల్యే విరుపాక్షి, మాజీ ఎంపి బుట్టా రేణుక,మాజీ ఎమ్మెల్యేలు కంగాటి శ్రీదేవమ్మ, సాయిప్రసాద్‌రెడ్డితో పాటు కెఎంసి మేయర్ బివై రామయ్య, డిప్యూటీ మేయర్ రేణుకా, వైకాపా రాష్ట్ర

మిగతా 2లో

- వైద్య, విద్యను పేద విద్యార్థులకు దూరం చేస్తున్నారు
- వైకాపా యువత పోరులో గర్జించిన వైసీపీ నేతలు
- హాజరైన జిల్లా అధ్యక్షులు,వైకాపా ఎమ్మెల్యేలు, మాజీ ఎమ్మెల్యేలు, మేయర్,డిప్యూటీ మేయర్, ప్రజా ప్రతినిధులు


కలెక్టర్‌కు వినతిపత్రం ఇస్తున్న దృశ్యం

### అన్ని వర్గాల ప్రజలు
# మోసపోయారు


భారీ ర్యాలీగా వస్తున్న వైకాపా శ్రేణులు

### వైభవోపేతంగా శ్రీ ప్రహ్లాద వరదస్వామి, అమృతవల్లి అమ్మవార్ల
# కళ్యాణోత్సవం

- వేలాదిగా తరలివచ్చిన భక్తులు



**ఆళ్లగడ్డ, మేజర్ న్యూస్ :** ప్రముఖ వైష్ణవ క్షేత్రమైన దిగువ అహోబిలంలోశ్రీ ప్రహ్లాద వరద స్వామి, అమృతవల్లి అమ్మవార్ల కళ్యాణోత్సవం బుధవారం రాత్రివైభవోపేతంగాజరిగింది. అహోబిలం 46వ పీఠాధిపతి సమక్షంలో అహోబిలం మఠం జనరల్ మేనేజర్ మురళీధరన్, జాబితా సలహా సభ్యులు వైకుంఠం, మనియార్ / అడ్మినిస్ట్రేషన్ సుదర్శన్ ల ఆధ్వర్యంలో కల్యాణోత్సవం జరిగింది. ఈ సందర్భంగా ఆలయ ప్రధానార్చకులు కిడాంబి వేణుగోపాలాచార్యులు శ్రీ ప్రహ్లాద వరద స్వామి, శ్రీదేవి భూదేవి అమ్మవార్లకు ఉదయాన్నే పద్మశాలి సంఘం వారు ఉభయ దారులుగా వ్యవహరించి అభిషేకంలో పాల్గొన్నారు. సాయంత్రం ఉచ్చ మూర్తులను ప్రత్యేకంగా అలంకరించి ప్రత్యేక పల్లకిలలో కొలువుంచి

మిగతా 7లో

### గృహ నిర్మాణ లబ్ధిదారులకు
# అదనపు ఆర్థిక సహాయం

- బిసి.ఎస్‌సి,ఎస్‌టి లబ్ధిదారులకు అందించనున్న రాష్ట్ర ప్రభుత్వం
- కర్నూలు జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా

**కర్నూలు, మేజర్‌న్యూస్ ప్రతినిధి :** బిసి,ఎస్‌సి,ఎస్‌టి గృహ నిర్మాణ లబ్దిదారులకు రాష్ట్ర ప్రభుత్వం అదనపు ఆర్థిక సహాయం అందించనున్నట్లు జిల్లా కలెక్టర్ పి.రంజిత్ భాషా పేర్కొన్నారు. బుధవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్‌లో ఈ అంశంపై ప్రెస్ కాన్ఫరెన్స్ నిర్వహించారు.

మిగతా 2లో


కాన్ఫరెన్స్ నిర్వహిస్తున్న దృశ్యం

## హొళగుంద ఢణాపురం రోడ్డు మరమ్మత్తుకు గ్రహణం పట్టింది..

- ఆ గ్రహణాన్ని విడిపించి రోడ్డుకు మరమ్మత్తును చేయించే వారెవ్వరు..?
- అధ్వాన్నం.. ప్రయాణం నరకం.. ఎన్ని సార్లు విన్నవించినా ఫలితం శూన్యం..
- గత ప్రభుత్వ హయాంలో డబల్ రోడ్డు నిర్మాణానికి రూ.60 కోట్ల నిధులు మంజూరు
- అప్పట్లో సదరు కాంట్రాక్టర్ రోడ్డు పనులను మొదలు పెట్టి వదిలేశారు..
- ఈ నిధులు రద్దు అయ్యాయని కొత్త నిధులు మంజూరు కావాలంటూ టెండర్ జరగాలంటున్న ఆర్అండ్‌బి అధికారులు

7లో


వర్ష కాలంలో కుంటలా తలపిస్తున్న రోడ్డు (ఫైల్ ఫోటో)

నరకయాతనంగా మారిన హొళగుంద డణాపురం ఆర్అండ్‌బి రోడ్డు


# అన్ని వర్గాల ప్రజలు మోసపోయారు

(మొదటి పేజీ తరువాయి)

నాయకులు తెర్నేకల్ సురేంద్రరెడ్డితో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్వి మోహన్‌రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలోని 17మెడికల్ కళాశాలలు ప్రైవేటు పరం అవుతుంటే కూటమి ప్రభుత్వం చీమ కుట్టినట్లు వ్యవహరించడం దారుణమన్నారు. మహిళలకు, యువతకు సిఎం చంద్రబాబు ఇచ్చిన హామీలను నెరవేర్చకపోవడం సిగ్గుచేటన్నారు. ఎన్నికల సమయంలో నిరుద్యోగ యువతకు నిరుద్యోగ భృతి కల్పిస్తామని చెప్పి నేటివరకు కల్పించకపోవడం బాధాకరమన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి నిరుద్యోగ యువతకు న్యాయం చేయాలని కోరారు. వైకాపా ఎమ్మెల్యేలు బాలనాగిరెడ్డి,విరుపాక్షిలు మాట్లాడుతూ ప్రజలకు ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో కూటమి ప్రభుత్వం పూర్తిగా వైఫల్యం చెందిందన్నారు. అధికారం చేపట్టి 9నెలలు పూర్తవుతున్నా కూటమి ప్రభుత్వం సంక్షేమాన్ని గాలికి వదిలేసిందన్నారు. ఇచ్చిన హామీలను నెరవేర్చకుండ చంద్రబాబు,పవన్‌కళ్యాణ్, నారా లోకేష్‌లు మాట మారుస్తూ పబ్బం గడుపుకుంటున్నారన్నారు. అనతికాలంలోనే కూటమి ప్రభుత్వంపై ప్రజలు విసుగు చెందుతున్నారన్నారని అన్నారు. మాజీ ఎంపి,



ధర్నా చేస్తున్న వైసిపి నాయకులు

వైకాపా ఎమ్మిగనూరు ఇంచార్జ్ బుట్టా రేణుక మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం నిరుద్యోగుల జీవితాలతో ఆడుకుంటుందన్నారు. డిఎస్సిపై తొలి సంతకం పెట్టి నేటికి ఉద్యోగ నోటిఫికేషన్ ఇవ్వకుండ గారడీలు చేస్తూ కాలం వెల్లబుచ్చుతుందన్నారు. నిరుద్యోగ భృతి, ఫీజురీయింబర్స్‌మెంట్ ఇస్తామని ప్రభుత్వం మోసగిస్తుందన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ పి రంజిత్‌భాషాను కలిసి వైకాపా నేతలు వినతిపత్రాన్ని అందచేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కూడా చైర్మన్ కోట్ల హర్షవర్ధన్‌రెడ్డి,కోడుమూరు వైకాపా ఇంచార్జ్ ఆదిమూలపు సతీష్ , వివిధ అనుబంధ సంఘాల నాయకులు,కార్పొరేటర్లు,పార్టీ ఇంచార్జ్‌లు పాల్గొన్నారు.

# భవన నిర్మాణానికి 24 గంటల్లో అనుమతులు



సమావేశానికి హాజరైన అధికారులు

**కర్నూలు, మేజర్ న్యూస్ :** రాష్ట్ర వ్యాప్తంగా పట్టణాల్లో భవన నిర్మాణ అనుమతుల కోసం రోజుల తరబడి వేచి చూడాల్సిన అవసరం ఇక ఉండదని, దరఖాస్తు చేసుకున్న 24 గంటల్లో అనుమతులు పొంది నిర్మాణాలు ప్రారంభించుకోవచ్చని పట్టణ ప్రణాళిక శాఖ అనంత పురంప్రాంతీయడిప్యూటీ డైరెక్టర్ బి.విజయ భాస్కర్ స్పష్టం చేశారు. బుధవారం స్థానిక ఎస్బిఐ ఎంప్లాయిస్ కాలనీలోని నగరపాలక సమావేశ భవనంలో, ఉమ్మడి కర్నూలు జిల్లాలోని మున్సిపాలిటీల పట్టణ ప్రణాళిక విభాగఅధికారులు, సచివాలయ ప్లానింగ్ కార్యదర్శులు, లైసెన్స్ ఇంజనీర్లులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా డిప్యూటీ డైరెక్టర్ మాట్లాడుతూ భవన నిర్మాణాలకు అనుమతుల్లో జాప్యాన్ని నిరోధి ్స్తూ ప్రభుత్వం కొత్తగా పథకం అమలుకు శ్రీకారం చుట్టిందని, తద్వారా దరఖాస్తు పోర్టల్లో అప్లోడ్ చేసిన గంటల వ్యవధిలోనే అనుమతులు పొంది పనులు ప్రారంభించుకోవచ్చని, ఆక్యుపెన్సీ సర్టిఫికె ట్ సైతం పొందవచ్చన్నారు. 18 మీటర్ల కంటే తక్కువ ఎత్తులో గ్రౌండుతో పాటు మరో నాలుగు అంతస్తుల భవన నిర్మాణాలకు వాటి యజమానుల స్వీయ ధ్రువీకరణతో కార్పొరేషన్, మున్సిపాలిటీ, నగర పంచాయతీల నుంచి ఆన్లైన్లో అనుమతులు తీసుకొవచ్చని పేర్కొన్నారు. ఇందుకోసం సమీపంలోని లైసెన్స్డ్ టెక్నికల్ పర్సన్ ద్వారా దరఖాస్తులు, అనుబంధ పత్రాలతోపాటు వాటిని ధ్రువీకరిస్తున్నట్లుగా అంగీకార పత్రాన్ని ఆన్లైన్ భవన నిర్మాణ అనుమతి వ్యవస్థ పోర్టల్లో అప్లోడ్ చేయాలని, అర్జీతోపాటు అనుబంధ పత్రాలను పోర్టల్ ద్వారా పరిశీలించి అనుమతులిచ్చేలా ప్రత్యేక సాఫ్ట్వేర్ను ప్రభుత్వం రూపొందించినట్లు వెల్లడించారు. నిర్మాణం పూర్తయ్యాక, మళ్లీ ఆన్లైన్ పోర్టల్లోనే ఆక్యుపెన్సీ సర్టిఫికెట్ కోసం దరఖాస్తు చేసుకోవచ్చనని తెలిపారు. భవన నిర్మాణాలకుఆన్లైన్లో అనుమతులుతీసుకున్నాక పనుల నిర్వహణపై పట్టణ ప్రణాళిక అధికారులు ఇప్పటివరకు చేపట్టిన పోస్ట్ వెరిఫికేషన్ పద్ధతిలో సైతం ప్రభుత్వం చట్టసరవణ చేసిందన్నారు. సర్వే రిపోర్ట్, స్థలం విలువ ఆధారిత సర్టిఫికెట్ తదితరాలు తప్పనిసరని, దీనికి విరుద్ధంగా ఎవరైనా వ్యవహరించినట్లు ఆకస్మిక తనిఖీల్లో వెల్లడైతే అనుమతులు రద్దు చేస్తామని స్పష్టం చేశారు. టెక్నికల్ పర్సన్ల పరంగా తప్పులు చేసినట్లు నిర్ధారణైతే అలాంటి వారి లైసెన్సులు ఐదేళ్ల పాటు రద్దు అవుతుందని హెచ్చరించారు. కార్యక్రమంలో సిటీ ప్లానర్ శ్రీ ప్రదీప్ కుమార్, డిప్యూటీ సిటీ ప్లానర్ శోభన్ బాబు, జిల్లా డీటీసీపీఓ శశిలత, నంద్యాల అసిస్టెంట్ సిటీ ప్లానర్ మూర్తి, ఆర్డీడీటీపీ టిపిఏ ఓంకార్, కూడా ఈఈ సురేష్ కుమార్, వివిధ మున్సిపాలిటీల టౌన్ ప్లానింగ్ అధికారులు, సిబ్బంది, వార్డ్ ప్లానింగ్, రెగ్యులేషన్ కార్యదర్శులు ఎల్.టి.పిలు పాల్గొన్నారు.

## గృహ లబ్దిదారులకు అదనపు ఆర్థిక సహాయం

**కొలిమిగుండ్లమేజర్,న్యూస్:** గృహలు కట్టుకుంటున్న ఎస్సీ, బి.సి, ఎస్టీలకు చెందిన లబ్దిదారులకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వారు అదనముగా గృహ లబ్దిదారులకు బి.సీలకు 50,000, ఎస్టీలకు 75,000 రాష్ట్ర ప్రభుత్వం జి.ఒ నెంబరు 9 తేది. 10.03.2025న మంజూరు చేయడం జరిగింది. కావున ఎస్సీ, ఎస్టీ, బి.సి గృహ లబ్దిదారులు మధ్యలో నిలబడిపోయిన గృహాలను త్వరగా పూర్తి చేసుకొనవలసినదిగా కోరడమైనది. సంబంధిత ఎస్సీ, ఎస్టీ, బి.సి లబ్దిదారులు వారి యొక్క క్యాస్ట్ సర్టిఫికేటు గృహ నిర్మాణ శాఖ యందు ఇవ్వవలసినదిగా కరడమైనది. కొలిమిగుండ్ల మండలంలో బి.సీలు 412 మంది ,ఎస్సీలు, 389 మంది, ఎస్టీలు 35 మంది ఉన్నారు ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరూ ఉపయోగించుకోవలసినదిగా కోరడమైనది.

## గృహ నిర్మాణ లబ్ధిదారులకు అదనపు ఆర్థిక సహాయం

(మొదటి పేజీ తరువాయి)

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గృహ నిర్మా ణాలకు సంబంధించి 2024డిసెంబరు 10 తర్వాత నిర్మాణ పురోగతిలో ఉన్న ఇళ్లకు సంబంధించిన లబ్దిదారులకు అదనపు ఆర్థిక సహాయం చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం జీఓ ఆర్‌టి నెంబర్ 09ద్వారా ఉత్తర్వులు జారీ చేసిందన్నారు. ఎస్సి,బిసి లబ్దిదారులకు రూ.50వేలు,ఎస్‌టిలకు రూ.75వేలు, పివిటిజిలకు రూ.1లక్ష చొప్పున అదనపు ఆర్థిక సహాయం చేయాలని ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. జిల్లాలో 39వేల ఇళ్లు మంజూరు కాగా ఇందులో 22,590ఇళ్లు పూర్తయ్యాయని ఇంకా 16,091ఇళ్లు పెండింగ్‌లో ఉన్నాయని వివరించారు. హౌసింగ్ పథకం ద్వారా ఎస్‌సి,ఎస్‌టి, బిసి లబ్దిదారులు 9,446మంది ఉన్నారన్నారు. లబ్దిదారులకు అదనంగా రూ.47.85కోట్లు ఇవ్వడం జరుగుతుందని పేర్కొన్నారు. మరో రెండ్రోజుల్లో ఇంజనీరింగ్, వెల్ఫేర్ అసిస్టెంట్లు, హౌసింగ్ ఇంచార్జ్‌లు లబ్దిదారుల ఇంటింటికి తిరిగి రాష్ట్ర ప్రభుత్వం అందచేస్తున్న అదనపు ఆర్థిక సహాయం గురించి వివరిస్తారన్నారు. లబ్దిదారులందరికి మరలా ఎఫ్‌టిఓ జనరేట్ చేసి అదనపు ఆర్థిక సహాయం అందచేస్తారన్నారు. జిల్లాలో బేస్‌మెంట్ లెవెల్‌లో 7,900ఇళ్లు, ఎల్‌ఎల్‌లో 1000, రూఫ్ లెవెల్‌లో 1500, రూఫ్ కాస్ట్ స్థాయిలో ఇళ్ల నిర్మాణాలు ఉన్నాయని వివిధ కారణాల వల్ల నిలిచిపోయిన ఇళ్ల నిర్మాణాలు రాష్ట్ర ప్రభుత్వం అందించే అదనపు ఆర్థిక సహాయాన్ని వినియోగించుకుని లబ్దిదారులు పూర్తి చేయాలని విజ్ఞప్తి చేశారు. ఇళ్ల స్థలాల కొరకు దరఖాస్తులు స్వీకరిస్తున్నామని ఇప్పటివరకు జిల్లాలో 39వేల దరఖాస్తులు వచ్చాయని వివరించారు. ఈ ప్రెస్ కాన్ఫరెన్స్‌లో హౌసింగ్ పిడి అజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## మెట్రో నగరాలకు ధీటుగా నెరవాటి మల్టీ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్

**– ఈనెల 14న ప్రారంభం – నెరవాటి టెస్ట్ ట్యూబ్ బేబీ సెంటర్ సక్సెస్**

**– ఇఎన్‌టీ– గైనకాలజీ ఆర్థోపెడిక్ సేవలు – విలేఖరుల సమావేశంలో హాస్పిటల్ అధినేతలు**

**నంద్యాల, మేజర్‌న్యూస్ బ్యూరో:** మెట్రో నగరాలకే పరిమితమైన సూపర్ స్పెషాలిటీ సేవలను నంద్యాలలో నెరవాటి హాస్పిటల్‌లో మల్టీ సూపర్ స్పెషాలిటీ సేవలను అందుబాటులోకి తెస్తున్నట్లు వైద్యులు డాక్టర్ నెరవాటి వినోద్‌కుమార్, డాక్టర్ నెరవాటి అరుణకుమారిలు తెలిపారు. నంద్యాల పట్టణంలోని పద్మావతినగర్‌లో ఈనెల 14న హాస్పిటల్‌ను ప్రారంభిస్తున్నట్లు వెల్లడించారు. 2004 సంవత్సరంలో గాంధీచౌక్‌లో ఏర్పాటు చేసిన నెరవాటి హాస్పిటల్‌లో ఇప్పటి వరకు ప్రజలకు సేవలు అందించామని అన్నారు. పదేళ్ళల్లో సంతానం లేనివారికి నెరవాటి టెస్ట్ ట్యూబ్ సెంటర్‌ను ఏర్పాటు చేసి 35 శాతం విజయం సాధించామని తెలిపారు. 2024లో 100 పడకల హాస్పిటల్‌ను ఏర్పాటు చేసి సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్‌గా రూపుదిద్దనున్నట్లు తెలిపారు. బుధవారం వైద్యులు వినోద్‌కుమార్, అరుణ కుమారి, ప్రముఖ వ్యాపార వేత్త నెరవాటి సత్యనారాయణలు పాత్రికేయుల సమావేశంలో మాట్లాడారు. రైతు బజార్ సమీపంలో ప్రారంభం కానున్న సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్‌లో చెవి, ముక్కు, గొంతు, ప్రసూతి వైద్య సేవలు, టెస్ట్ ట్యూబ్ బేబీ సెంటర్‌లతో పాటు ఆర్థోపెడిక్ సేవలను అందుబాటులోకి తీసుకురాబోతున్నామని అన్నారు. వైద్యులు సుమన్, ఫాతిమాలు వైద్య సేవలు అందిస్తారని అన్నారు. యాక్సిడెంట్ కేసులతో పాటు జాయింట్ రీప్లేస్‌మెంట్ సేవలు అందుబాటులో ఉంటాయని అన్నారు. సాదారణ డెలివరీ సమయంలో మహిళలు ఇబ్బందులు పడకుండా కాస్మోటిక్ గైనకాలజీ వింగ్‌ను ఏర్పాటు చేశామని అన్నారు. డెలివరీ సమయంలో కుట్లు పడటం, గర్భసంచి జారి పోవడం, యోని వదులు కావడం, కొందరికి మూత్రం పడిపోవడం జరుగుతుందని, ఈ సమస్యలకు ఆపరేషన్ లేకుండా వైద్యసేవలు అందుబాటులో ఉంటాయని అన్నారు. నెరవాటి సత్యనారాయణ మాట్లాడుతూ నంద్యాల పట్టణ ప్రజలకు కార్పోరేట్ స్థాయి వైద్యం అందించాలనే ఆశయం ఉందని అన్నారు. మెట్రోనగరాలలో వైద్య సేవలు ఖర్చుతో కూడుకుంటాయని అన్నారు. హైదరాబాద్‌కు దీటుగా నంద్యాలలో ఆసుపత్రి నిర్మించాలనే కోరికను తన కొడుకు, కోడలు తీర్చడం సంతోషంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ గగన్, ప్రముఖ వ్యాపార వేత్త నెరవాటి రవికుమార్, తదితరులు పాల్గొన్నారు.







నెరవాటి మల్టీ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్, విలేకరులతో మాట్లాడుతున్న అధినేతలు

# కూటమి ప్రభుత్వంలో విద్యార్థుల జీవితాలతో చెలగాటం

(మొదటి పేజీ తరువాయి)

మాజీ ఎమ్మెల్యేలు, జడ్పీ చైర్మన్, ఎంపీటీసీలు, జడ్పీటీసీలు, కౌన్సిలర్లు, సర్పంచ్‌లు, విద్యార్థి సంఘాల నాయకులు, ప్రజలు యువత పోరులో పాల్గొని వినతులతో కూడిన పత్రాన్ని కలెక్టర్ రాజకుమారికి అందజేశారు. తకార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యేలు శిల్పా రవి, శిల్పా చక్రపాణిరెడ్డి, కాటసాని రామిరెడ్డి, గంగుల బ్రిజేంద్రారెడ్డి, డాక్టర్ సుధీర్, జడ్పీ చైర్మన్ పాపిరెడ్డి, చైర్‌పర్సన్ మాబున్నీసా, ఎంపీపీ శెట్టి ప్రభాకర్, వైయస్సార్ సీపీ జిల్లా ఉపాధ్యక్షులు దాల్‌మిల్ అమీర్, సూర్యనారాయణ రెడ్డిలు పాల్గొన్నా. జిల్లా అధ్యక్షులు కాటసాని రాంభూపాల్‌రెడ్డి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం విద్యార్తుల జీవితాలతో చెలగాటమాడుతున్నదని అధికారం చేపట్టిన నాటి నుంచి విద్యార్థులకు చెల్లించాల్సిన ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. అధికారంలోకి వచ్చిన వెంటనే నిరుద్యోగ సమస్యను రూపుమాతామని 20లక్షల ఉద్యోగాలను కల్పిస్తామని లేనిపక్షంలో నిరుద్యోగ యువతకు నెలకు రూ.3వేలు భృతిని ఇస్తామని మోసపు వాగ్దానాలు, బూటకపు మాటలతో యువతను మోసం చేశారని విమర్శించారు. సూపర్‌సిక్స్ పథకాలను అమలు చేస్తామని చెప్పి అందులో కేవలం సామాజిక పెన్షన్ మాత్రమే ఇవ్వగలిగారని మిగతా వాటిని గాలికి వదిలేశారన్నారు. తల్లికి వందనం, మహిళలకు ఉచిత బస్ ప్రయానం వంటి అనేక పథకాలు అమలుకు నోచుకోలేదన్నారు. గత వైయస్సార్‌సీపీ ప్రభుత్వంలో మాజీ సీఎం వైయస్ జగన్మోహన్‌రెడ్డి 17మెడికల్ కళాశాలను మంజూరు చేస్తే అందులో ముందస్తుగా 5కళాశాలలను ప్రారంభించడం జరిగిందన్నారు. మిగతా 12 మెడికల్ కళాశాలలను ప్రైవేటీకరణ చేసేందుకు కూటమి ప్రభుత్వం సీఎం చంద్రబాబు నిర్ణయం తీసుకోవడం సరికాదన్నారు. కూటమి పార్టీలపై నమ్మకంతో ఓట్లు వేశారని నేడు ఉన్న దుస్థితి ప్రజలు గ్రహించాలన్నారు. వెంటనే కూటమి ప్రభుత్వం విద్యార్థులకు చెల్లించాల్సిన ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను వెంటనే చెల్లించాలన్నారు.

**విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటం ఆడవద్దు...శిల్పా రవి :** కూటమి ప్రభుత్వం విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటం ఆడవద్దని పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్ నగదును వెంటనే చెల్లించాలని నంద్యాల మాజీ ఎమ్మెల్యే శిల్పా రవిచంద్రకిశోర్‌రెడ్డి డిమాండ్ చేశారు. పేద విద్యార్థులు కళాశాలల్లో ఫీజు చెల్లించకపోవడంతో కళఋూశాలల యాజమాన్యాలు వారిని కళాశాల నుంచి వెనక్కి పంపిస్తున్నారన్నారు. యువత పోరులో భాగంగా కలెక్టర్‌ను కలిసిన సందర్భంలో మాజీ ఎమ్మెల్యే శిల్పా రవి మాట్లాడుతూ తల్లికి వందనం, నిరుద్యోగ భృతి అమలు ఎక్కడ అని ప్రశ్నించారు. 20లక్షల ఉద్యోగాలు కల్పిస్తామని చెప్పారని అమలు చేయలేదన్నారు. అర్హులైన పేదలకు ఇళ్ళ స్థలాలు మంజూరు చేస్తే వాటిని లాక్కునేందుకు కూటమి నేతలు ప్రయత్నిస్తున్నారని నిర్మాణాలు జరపకుండా అడ్డుకుంటున్నారన్నారు. నంద్యాల మండలం కానాల గ్రామంలో పేదలకు ఇచ్చిన స్థలాల విషయంలో ఇలాగే జరిగిందన్నారు. నంద్యాల పట్టణానికి సంబంధించి ఎస్సార్‌బీసీ కాలనీ సమీపంలో ఇచ్చిన ఇళ్ళ స్థలాల్లో యథేచ్చగా మట్టి తవ్వకాలు నిర్వహిస్తున్నారని జిల్లా కలెక్టర్ దృష్టికి తెచ్చినట్లు తెలిపారు. నందమూరినగర్–వైయస్సార్ మధ్యలో ఉన్న బ్రిడ్జి నిర్మాణాన్ని త్వరలో పూర్తి చేసి ఇవ్వాలన్నారు. ఇంటిపన్ను మినాహాయింపు ధృవపత్రాల కొరకు వచ్చిన మాజీ సైనికుడు దౌలత్‌ఖాన్ మృతి చెందడం బాధాకరమని ఆయన కుటుంబ సభ్యులలో ఒకరికి ఉద్యోగం కల్పించాలని కోరగా ఈ విషయాన్ని మున్సిపల్ ఆమోదం తెలిపిందని వారికి ఉద్యోగం కల్పించాలని జిల్లా కలెక్టర్‌ను కోరారు.

# సర్వేల నిర్వహణపై జిల్లా కలెక్టర్ ఆగ్రహం

## - నిర్లక్ష్యంగా ఉన్న ఎంపీడీఓలపై చర్యలు తీసుకోవాలని ఆదేశం



**కర్నూలు, మేజర్‌న్యూస్ ప్రతినిధి :** జిల్లాలో వర్క్‌ఫ్రం హోం ఎంఎస్ఎంఈ పి4 సర్వేల నిర్వహణలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ వెనుకబడి ఉండడంపై జిల్లా కలెక్టర్ పి రంజిత్ భాషా అసంతృప్తి వ్యక్తం చేశారు. నిర్లక్ష్యంగా వ్యవహరించిన సంబంధిత ఎంపిడిఓలపై చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీ చేశారు. బుధవారం గ్రామ/వార్డు సచివాలయాల ద్వారా నిర్వహిస్తున్న సర్వేల పురోగతిపై మండల స్పెషల్ ఆఫీసర్లు, ఎంపిడిఓలు, మున్సిపల్ కమీషనర్లతో ఆయన టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వర్క్‌ఫ్రం హోంకు సంబంధించిన సర్వేలో జిల్లా వెనుకబడి ఉందని కర్నూలు అర్బన్‌లో 1లక్ష30వేలు పెండింగ్‌లో ఉన్నాయని అలాగే కౌతాళం,హొళగుంద, తుగ్గలి, పెద్దకడుబూరు మండలాలు వెనుకబడి ఉన్నాయని అసంతృప్తి వ్యక్తం చేశారు. అలాగే ఎంఎస్ఎంఈ సర్వేకి సంబంధించి కౌతాలం,గోనె గండ్ల మండలాలు పూర్తి వెనుకబడి ఉండడంతో ఎంపిడిఓల పనితీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. నాలుగు నెలల నుండి చెబుతున్నప్పటికీ నిర్లక్ష్యంగా ఉన్నారని సంబంధిత ఎంపిడిఓలపై చర్యలు తీసుకోవాలని జడ్‌పి సిఈఓ నాసరరెడ్డిని ఆదేశించారు. పి4 సర్వే జిల్లావ్యాప్తంగా 98శాతం వరకు పూర్తయిందని అయితే కౌతాళం మండలం ఇంకా వెనుకబడి ఉందని సర్వేను వేగవంతం చేసి పూర్తి చేయాలని ఆదేశించారు. కౌతాళం మండలం ఎందుకు వెనుకబడి ఉందని స్పెషల్ ఆఫీసర్‌ను ప్రశ్నిస్తూ నివేదిక ఇవ్వాలన్నారు. సిటిజన్ ఈకెవైసిలో జిల్లా చాలా వెనుకబడి ఉందని కర్నూలు, ఆదోని అర్బన్‌లో ఎక్కువగా పెండింగ్‌లో ఉందని ఈ నెల 20వ తేదీలోపు పూర్తి చేయాలని సూచించారు. ఆధార్ ఎన్‌రోల్‌మెంట్‌లో కూడా కర్నూలు,ఆదోని అర్బన్ ప్రాంతాల్లో ఎక్కువగా పెండింగ్‌లో ఉందని త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. రెవెన్యూ సదస్సులో వచ్చిన అర్జీలను వారంలోపు పరిష్కరించి పూర్తి చేయాలని, ఓర్వకల్,క్రిష్ణగిరి మండలాలు ఎక్కువగా పెండింగ్‌లో ఉన్నాయని వెంటనే పరిష్కరించాలని సూచించారు. ఈ టెలీ కాన్ఫరెన్స్‌లో జాయింట్ లెక్టర్ డాక్టర్ బి నవ్య,జడ్‌పిసిఈఓ నాసరరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల ప్రక్రియను బలోపేతం చేసేందుకు రాజకీయ పార్టీల నేతలకు ఆహ్వానం



**నంద్యాల కల్చరల్, మేజర్‌న్యూస్ :** దేశంలో ఎన్నికల ప్రక్రియ, ఓటర్ల జాబితాలపై కేంద్ర ఎన్నికల సంఘం ఏప్రిల్ 30వ తేదీ నిర్వహించే సమావేశానికి అన్ని రాజకీయ పార్టీల అధ్యక్షులు, సీనియర్ నాయకులను ఆహ్వానిస్తున్నట్లు భారత ఎన్నికల కమిషన్ డైరెక్టర్ అనుజ్ చందక్ ఒక ప్రకటనలో తెలిపారు. ఎన్నికల రిజిస్ట్రేషన్ అధికారులు, చీఫ్ ఎలక్టోరల్ ఆఫీసర్ల స్థాయిల్లో ఏవైనా పరిష్కారం కాని సమస్యలపై ఏప్రిల్ 30 నాటికి అన్ని జాతీయ, ప్రాంతీయ రాజకీయ పార్టీల నుంచి సలహాలు ఆహ్వానిస్తున్నట్లు భారత ఎన్నికల కమిషన్ తెలిపింది. గత వారం దేశంలోని అన్ని జిల్లాల ఎన్నికల అధికారులతో జరిగిన సమావేశంలో ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్‌కుమార్ అన్ని రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల సీఈఓలు, డీఈఓలు, ఈఆర్ఓలను రాజకీయ పార్టీలతో క్రమం తప్పకుండా చర్చించాలని అటువంటి సమావేశాలలో వచ్చిన ఏవైనా సూచనలను పరిష్కరించాలని మార్చి 31, 2025 నాటికి తీసుకున్న చర్యల నివేదికను కమిషన్‌కు సమర్పించాలని ఆదేశించారని ఆ ప్రకటనలో పేర్కొన్నారు. ఎన్నికల ప్రక్రియ, రాజ్యాంగం అమలులో రాజకీయ పార్టీలు కీలకపాత్ర పోషిస్తాయని ప్రజాప్రాతినిధ్య చట్టం 1950, 1951 సుప్రీంకోర్టు ఆదేశాలు, భారత ఎన్నికల సంఘం ఎప్పటికప్పుడు జారీ చేసే సూచనలు, హ్యాండ్‌బుక్‌లు స్వేచ్ఛగా నిష్పాక్షికంగా ఎన్నికలు నిర్వహించడానికి వికేంద్రీకృత, బలమైన, పారదర్శక ఎన్నికల ప్రక్రియను ఏర్పాటు చేసినట్లుగా రాజకీయ పార్టీలకు ఇచ్చిన లేఖలో పేర్కొన్నారని తెలిపారు.

# డ్రగ్స్‌రహిత సమాజ నిర్మాణంలో యువత భాగస్వాములు కావాలి

**నంద్యాల నూనెపల్లె, మేజర్‌న్యూస్ :** శ్రీరామకృష్ణ డిగ్రీ కళాశాలలో బుధవారం డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణంలో యువత భాగస్వాములు కావాలని నష ముక్త భారత్ అభియాన్ డ్రగ్స్ వినియోగం దుష్పరిణామాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈసదస్సును రామకృష్ణ విద్యాసంస్థల అధినేత డాక్టర్ రామకృష్ణారెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. ఒక రోజు శిక్షణలో భాగంగా నిర్వహించిన సదస్సుకు గ్రీన్‌వాలీ ఫౌండేషన్ అధ్యక్షులు ఉమారాజ్ మాట్లాడుతూ యువతలో డ్రగ్స్ వినియోగం లిక్కర్ వినియోగం వంటివి ఎక్కువయ్యాయన్నారు. వ్యసనాల వల్ల విద్యార్థులు అవగాహన పెంచుకోవాలన్నారు. లిక్కర్




సమావేశంలో మాట్లాడుతున్న గ్రీన్‌వ్యాలీ ఫౌండేషన్ అధ్యక్షులు ఉమారాజ్

తీసుకోవడం ఫ్యాషన్ కాదని పార్టీ కల్చర్, బర్త్‌డే ఫంక్షన్‌లు అని యువత మద్యపానం సేవించి డ్రైవింగ్ చేస్తున్నారని దీనివల్ల అనేక రోడ్డు ప్రమాదాలు జరిగి విద్యార్థులు మరణిస్తున్నారన్నారు. భారతదేశం నుంచి అలాగే మన ఆంధ్రప్రదేశ్ నుంచి గంజాయి వంటి మత్తు పదార్థాలను దేశం నుంచి సమూలంగా తరిమివేసినప్పుడే దేశాభివృద్ధి జరుగుతుందని దీనికి విద్యార్థుల సహకారం అవసరమని అన్నారు. కళాశాల ప్రిన్సిపల్ సుబ్బయ్య మాట్లాడుతూ విద్యార్థులు కళాశాలలో చదువుకొనే సమయంలో సరాదాగా స్నేహితులతో కలిసి ధూమపానం వంటివి అలవర్చుకోవాలన్నారు. శారీరక మానసిక ఇబ్బందులను ఎదుర్కొం టున్నారన్నారు. ఈకార్యక్రమంలో రెడ్‌క్రాస్ సొసైటీ చైర్మన్ దస్తగిరి, విద్యార్థులు పాల్గొన్నారు.

# రామాయణ మహాకావ్యం...అయోధ్య రామమందిరంపై అవగాహన పరీక్ష



రామాయణ మహాకావ్యం బ్యానర్‌ను ఆవిష్కరిస్తున్న దృశ్యం

**నంద్యాల కల్చరల్, మేజర్‌న్యూస్ :** నంద్యాల పట్టణంలోని శ్రీరామకృష్ణ డిగ్రీ కళబూశాలలో బుధవారం కొమ్ముచెరువు ఆంజనేయస్వామి దేవస్థానం వారు శ్రీరామనవమి వేడుకలను పురస్కరించుకుని రామాయణ మహాకవ్యం, అయోధ్య రామమందిరం విశేషాలపై ప్రాథమిక అవగాహన పరీక్ష నిర్వహిస్తున్నట్లు ప్రొఫెసర్ శేషయ్యలు తెలిపారు. ఇందులో భాగంగా చైర్మన్ డాక్టర్ రామకృష్ణారెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు. ప్రొపెసర్ శేషయ్య మాట్లాడుతూ రామాయణం అనేది అందరికి ఒక ఆదర్శమైన గొప్ప కావ్యం, ప్రతి ఒక్కరికి ఆదర్శమైన జీవిత పాఠాలు నేర్పించి మానవ జీవితాన్ని సంస్కరించి మనిషిని మనిషిగా తీర్చిదిద్దే మహావ్యం రామాయణం అన్నారు భారతీయ హృదయాల మీద చెరుగని ముద్ర వేసిన ఇతిహాసం అన్నారు. రామాయణం కేవలం పారాయణ గ్రంథమే కాదని ప్రతి మనిషికి అనుక్షణం కర్తవ్యాన్ని గుర్తు చేసే చైతన్య గీతిక అన్నారు. రేపటి తరాల వారికి మరింత స్ఫూర్తి అందించడం కోసం చేసిన రచన శ్రీమద్రామాయణం అన్నారు. ఇందులోభాగంగా శ్రీరామాయణం, అయోధ్య రామందిరం విశేషాలపై ఈనెల 23వ తేదీన వివేకానంద ఆడిటోరియంలో ఔత్సాహికులైన వారికి అవగాహన పరీక్ష నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

# అవగాహనతో కూడిన విద్య అవసరం

## - రామకృష్ణా విద్యాసంస్థల ఛైర్మెన్ డా.రామకృష్ణారెడ్డి



**నంద్యాల అర్బన్, మేజర్‌న్యూస్ :** విద్యార్థులకు అవగాహనతో కూడిన విద్య అవసర మని రామకృష్ణా విద్యాసంస్థల ఛైర్మెన్ డా.రామకృష్ణారెడ్డి అన్నారు. బుధవారం శ్రీ రామకృష్ణా డిగ్రీ కళాశాలలో స్పోకెన్ ట్యుటోరియల్ ఐఐటి బొంబాయి అన్‌లైన్ కోర్సుపై అవగాహన సదస్సును నిర్వహించారు. కన్వీనర్, కళాశాల అధ్యాపకులు మాధవరెడ్డి, ప్రత్యుషల ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిధిగా హాజరై విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. స్పోకెన్ ట్యుటోరియల్స్‌తో కళాశాలతో అంగీకారం కలిగి ఉన్నారన్నారు. ఉచితంగా ఆన్‌లైన్ కోర్సు ప్రతి సంవత్సరం అందిస్తారన్నారు. ఎటువంటి డబ్బులు చెల్లించాల్సిన అవసరం లేదన్నారు. విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. దీని వల్ల ఉద్యోగ అవకాశాలకు ఎంతో ఉపయోగపడుతుందన్నారు. కోర్సు పూర్తి చేసిన 27 మంది విద్యార్థులకు సర్టిఫికేట్లను అందచేశారు. కన్వీనర్ మాధవరెడ్డి మాట్లాడుతూ కోర్సు వల్ల ఎంతో ఉపయోగం ఉంటుందన్నారు.

# పాడి పరిశ్రమ అభివృద్ధి కై గోకులం షెడ్లు ఏర్పాటు

## - మాజీ సర్పంచ్ బిసి వెంకటస్వామి యాదవ్



**తుగ్గలి, మేజర్‌న్యూస్ :** రాష్ట్రంలో పాడి పరిశ్రమను అభివృద్ధి చేయాలన్న ఉద్దేశ్యంతో రాష్ట్ర ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు గోకులం షెడ్లను మంజూరు చేయడం జరిగిందని టిడిపి సీనియర్ నాయకులు, మాజీ సర్పంచ్ బిసి వెంకటస్వామి యాదవ్ అన్నారు. బుధవారం లక్ష్మి తాండ,జాప్లా తండాలలో తేజ నాయక్, లక్ష్మి , రైతులు రూ.4.15లక్షల ప్రభుత్వ నిధులతో నిర్మించుకున్న గోకులం షెడ్లను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా బిసి వెంకటస్వామి యాదవ్ మాట్లాడుతూ పాడి పరిశ్రమను ప్రోత్సహించి, రైతుల అభివృద్ధి కోసం ప్రభుత్వం గోకులం షెడ్లను మంజూరు చేసిందని అన్నారు. అలాగే స్థానిక శాసనసభ్యులు కెఈ శ్యామ్‌కుమార్ ఇప్పటికే మండలంలో దాదాపు రూ.5కోట్లతో సిమెంట్ రోడ్ల నిర్మాణాలు పూర్తి చేయడం జరిగిందని తెలిపారు. గతంలో ఉప ముఖ్యమంత్రిగా కెఈ కృష్ణమూర్తి ఉన్నప్పుడు ప్రతి గిరిజన తండాకు తారు రోడ్డు సౌకర్యం కల్పించారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ఫీల్డ్ అసిస్టెంట్ జయరాం, నాయక్,పలువురు టిడిపి నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# జిల్లా యువజన సంక్షేమ శాఖ సీఈఓగా వేణుగోపాల్



**కర్నూలు స్పోర్ట్స్, మేజర్‌న్యూస్ :** జిల్లా యువజన సంక్షేమ శాఖ సీఈఓగా డాక్టర్ వేణుగోపాల్ నియమితులయ్యారు. ఈ సందర్భంగా బుధవారం సెట్కూరు సిఈఓగా డాక్టర్ వేణుగోపాల్ బాధ్యతలను స్వీకరించిన అనంతరం కర్నూలు జిల్లా కలెక్టర్ పి రంజిత్ భాషాను మర్యా ద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందచేశారు. ఈ సందర్భంగా ఆ యన మాట్లాడుతూ సెట్కూరు అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తా నన్నారు. గతంలో విద్యాశాఖ ఏసిసిగా, కోవెలకుంట్ల ప్రభు త్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్‌గాడాక్టర్ వేణుగోపాల్ కర్నూలు జిల్లాలో పనిచేశారు.

# పనిభారం తగ్గించండి



ఎంపిడిఓకు వినతిపత్రం అందచేస్తున్న పంచాయతీ కార్యదర్శులు

**ఓర్వకల్లు, మేజర్‌న్యూస్ :** పంచాయతీ కార్యదర్శులు ఎదుర్కొంటున్న అధిక పనిభారం,ఒత్తిడిని తగ్గించాలని ఎంపిడిఓ శ్రీనివాసులుకు మండల పంచాయతీ కార్యదర్శుల సంఘం ఆద్వర్యలలో వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా పంచాయతీ కార్యదర్శులు ఎంపిడిఓతో మాట్లాడుతూ గ్రామ సచివాలయాల ద్వారా 14రకాల నూతన సర్వేలను నిర్వహించడం జరుగుతుందని గ్రామ పంచాయతీలో గతంలో ఉన్న విధులతో పాటు మొత్తంగా 40 రకాల సర్వీసులను అందించడం జరుగుతుందని గ్రామ పంచాయతీలో వివిధ రకాల ప్రభుత్వ పథకాల అమలు సచివాలయ సిబ్బందితో సమానపరచుకొని పనిచేయడం జరుగుతుందని ఈ పని భారంను అధికారులు ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి తగ్గించాలని తెలిపారు. ఈ కార్యక్రమలలో పంచాయతీ కార్యదర్శులు రవికుమార్,సురేష్, మురలీ,ప్రభాకర్, వివిధ గ్రామాలకు చెందిన పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

# బిసి రుణాలు అర్హులకు ఇవ్వాలి



**కల్లూరు, మేజర్‌న్యూస్ :** బిసి రుణాలు అర్హులకు ఇవ్వాలని బిసి రిజర్వేషన్ల పోరాట సమితి జాతీయ ప్రధాన కార్యదర్శి బత్తుల లక్ష్మీకాంతయ్య, రాష్ట్ర మహిళా సంఘం అధ్యక్షురాలు చంద్రకళ భాయ్‌లు అన్నారు. బుధవారం కెఎంసి అడిషనల్ కమిషనర్ ఆర్‌జివి కృష్ణకు వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బిసి రుణాల పంపిణీలో పైరవీలు, రాజకీయ జోక్యం లేకుండా నిజమైన లబ్దిదారులను ఎంపిక చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మహిళా నాయకురాలు చంద్రికమ్మ తదితరులు పాల్గొన్నారు.

# అహెూబిలంలో భద్రత చర్యలను పరిశీలించిన అడిషనల్ ఎస్పీ

**ఆళ్లగడ్డ, మేజర్ న్యూస్ :** ప్రముఖ వైష్ణవ క్షేత్రమైన అహెూబిలం శ్రీ లక్ష్మీనరసింహస్వామి సన్నిధిలో జరుగుతున్న బ్రహ్మోత్సవాల భద్రత ఏర్పాట్లను బుధవారం నంద్యాల అడిషనల్ ఎస్పీ యుగంధర్ బాబు ఆళ్లగడ్డ డిఎస్పి ప్రమోద్ కుమార్ తో కలిసి పరిశీలించారు. అహెూబిలం శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి బ్రహ్మోత్సవాలు ఈనెల 4వ తేదీ నుండి 15వ తేదీ వరకు అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి. బ్రహ్మోత్సవాలలో భాగంగా జరగబోయే శ్రీ లక్ష్మీనరసింహస్వామి కల్యాణోత్సవం సందర్భంగా ఎక్కువమంది ప్రజలు తరలివచ్చి కళ్యాణోత్సవాన్ని తిలకిస్తారని అక్కడ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కట్టుదిట్టమైన భద్రత చర్యలను అడిషనల్ ఎస్పీ పర్యవేక్షించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీ లక్ష్మీనరసింహస్వామి



భద్రత ఏర్పాట్లను పరిశీలిస్తున్న అడిషనల్ ఎస్పీ యుగంధర్ బాబు, ఆళ్లగడ్డ డిఎస్పి ప్రమోద్ తదితరులు

కల్యాణోత్సవానికి ప్రజలు, అధికారులు, ప్రజా ప్రతినిధులు రానున్న సందర్భంగా ఎలాంటి ట్రాఫిక్ అంతరాయం లేకుండా సిబ్బందిని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. మోటార్ బైకులు, ఆటోలు, కార్లు మొదలగు వాహనాల కొరకు ప్రత్యేక పార్కింగ్ ప్రదేశాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. దిగువ, ఎగువ అహెూబిలం టెంపుల్ క్యూలైన్లు, దిగువ అహెూబిలం లో కళ్యాణోత్సవం జరుగు ప్రదేశంలోని వి ఐ పి గ్యాలరీలు, జనరల్ గ్యాలరీలు, ఎంట్రీ, ఎగ్జిట్ లను, వాహనాల పార్కింగ్ మొదలగు ప్రదేశాలను అడిషనల్ ఎస్పీ స్వయంగా పర్యటించి భద్రతా చర్యలను పరిశీలించారు. శ్రీ లక్ష్మీనరసింహస్వామి కల్యాణోత్సవానికి ఎలాంటి అంతరాయం లేకుండా మరియు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా మీకు అప్పగించిన ప్రదేశాలలో విధులు నిర్వహిస్తూ నిరంతరం అప్రమత్తంగా ఉండాలని అధికారులను, సిబ్బందిని ఆయన ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీతో పాటు ఆళ్లగడ్డ డి.ఎస్.పి ప్రమోద్, రూరల్ ఇన్స్పెక్టర్ మురళీధర్ రెడ్డి, పాల్గొన్నారు.

# ఉనికి కోసమే వైసీపీ యువత పోరు

**– యుఎస్వైయు ఉమ్మడి జిల్లా అధ్యక్షులు మద్దం నాగ నవీన్**

**నంద్యాల అర్బన్, మేజర్న్యూస్:** ఉనికి కోసమే వైసీపీ యువత పోరు చేపట్టిందని యుఎస్వైయు ఉమ్మడి జిల్లా అధ్యక్షులు మద్దం నాగ నవీన్ అన్నారు. సార్వత్రిక ఎన్నికల్లో వైసీపీ అధికారం కోల్పోయిన తరువాత ప్రజల్లో గుర్తింపు కోసం ప్రాకులాడుతుందని ఆరోపించారు. బుధవారం స్థానిక కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ యువత



జీవితాలను నాశనం చేయాలని మాజీ ముఖ్యమంత్రి జగన్ కుట్రలు, కుతంత్రాలు చేస్తున్నారని ధ్వజమెత్తారు. ఆయన పాలనలో నిరుద్యోగ శాతం పెంచి ఇప్పుడు ఫీజు పోరు చేస్తుందని దుయ్యబట్టారు. అసెంబ్లీకి వెళ్లకుండా డైవర్షన్ పొలిటికల్స్ చేస్తున్నారన్నారు. అధికారంలోకి రాకముందు ఏటా జాబ్ క్యాలెండర్ ఇస్తానని చెప్పిన జగన్ అధికారంలోకి వచ్చిన తరువాత మాట తప్పారని గుర్తు చేశారు. వైసీపీ పాలనలో ఫీజు రీయంబర్స్మెంట్ రూ.4,271 కోట్లు బకాయిలు పెట్టి విద్యార్థుల జీవితాలతో ఆడుకున్నారన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే మంత్రి లోకేష్ చొరవతో రూ.800 కోట్లు బకాయిలు చెల్లించారని, రూ.352 కోట్లు చిన్న పిల్లలకు గత ప్రభుత్వం అందించిన చిక్కీల బకాయిలు చెల్లించారన్నారు. రాష్ట్రానికి పరిశ్రమలు తీసుకొని వచ్చేందుకు మంత్రి లోకేష్ దేశ, విదేశాల్లో తిరిగారన్నారు. గత గ్రాడ్యుయేట్ ఎన్నికల్లో కూటమి అభ్యర్థులను యువత పూర్తి స్థాయి మెజార్టీతో గెలిపించారన్నారు.

## దేవరను ప్రశాంతంగా జరుపుకుందాం..

**దేవనకొండ మేజర్ న్యూస్ :** ఈ నెల 18,19న జరుగనున్న గద్దరాళ్ల మారెమ్మ దేవరను కలిసికట్టుగా ప్రశాంతంగా జరుపుకుందామని రాష్ట్ర వాల్మీకి చైర్మన్ బొజ్జమ్మ,మండల కన్వీనర్ విజయభాస్కర్ గౌడ్ అన్నారు.బుధవారం మండల పరిదిలోని గద్దరాళ్ల ముఖద్వారం నుండి గద్దరాళ్ల వరకు మట్టి రోడ్డు మరమ్మతుల పనులకు వారు భూమి పూజ చేశారు. అనంతరం దేవనకొండ ఉరుసు సందర్భంగా మూగితాత కమ్యూనిటీ హాలులో కెఇ మాదన్న జ్ఞాపకార్థంగా పత్తికొండ ఎమ్మెల్యే కెఇ శ్యాంబాబు చేపట్టిన ఉచిత అన్నధాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ టిడిపి ప్రభుత్వం ప్రజల ప్రభుత్వమని ఇందులో భాగంగా గద్దరాళ్ల దేవరకు భారీ జనం తరలి వస్తారని అయితే అక్కడ రహదారి అస్తవ్యస్తంగా ఉంది మరమ్మతులకు నిధులు మంజూరు చేయాలని గత వారంలో జిల్లా కలెక్టర్కు విన్నవించుకోవడంతో స్పందించిన ప్రభుత్వం వెంటనే మరమ్మతులకు ఆదేశాలు జారీ చేయడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ యంపిపి రామచంద్ర నాయుడు,మల్లయ్య,రామారావు నాయుడు, మల్లికార్జున గౌడ్,ఉచ్చీరప్ప,గిడ్డయ్య గౌడ్, రాజగోపాల్ గౌడ్,రాజశేఖర్ గౌడ్,శివన్న,శాంతి కుమార్ తదితరులు పాల్గొన్నారు.



## ఆస్పరి సొసైటీ సీఈఓగా రవి కుమార్ యాదవ్ బాధ్యతలు



సీఈఓను సన్మానిస్తున్న కూటమి నాయకులు

**ఆస్పరి, మేజర్ న్యూస్ :** ఆస్పరి పరపతి సంఘం సీఈఓగా మండల కేంద్రం ఆస్పరికి చెందిన రవి కుమార్ యాదవ్ విధుల్లో చేరారు. బుధవారం డిఎల్ఈసి ఆదేశాల మేరకు ఆలూరు బ్రాంచ్ మేనేజర్ ఆస్పరి సొసైటీ మేనేజర్గా రవి కుమార్ యాదవ్కు ఉద్యోగ బాధ్యతలు అప్పగించారు. గతంలో సీఈఓగా పనిచేసిన రవి కుమార్ ప్రభుత్వం మారడంతో మళ్లీ బాధ్యతలు చేరారు. వైకాపా ప్రభుత్వ హయాంలో పదవికి దూరంగా ఉన్న రవి కుమార్ను రైతులకు చేసిన సేవలను గుర్తించి ప్రభుత్వం సీఈఓగా మళ్లీ చార్జ్ ఇవ్వడం పట్ల స్థానిక టీడీపీ, జనసేన, బిజెపి నాయకులు హర్షం వ్యక్తం చేశారు. ఆలూరు మార్కెట్యార్డు మాజీ డైరెక్టర్ చిన్న సంజప్ప, కురువ కార్పొరేషన్ డైరెక్టర్ జనసేన పార్టీ జిల్లా నాయకులు ఉదయ్ కుమార్, మండల జనసేన అధ్యక్షులు అరవిందు, యాదవ్, తెలుగు యువత మండల అధ్యక్షులు రాఘవేంద్ర యాదవ్, నాయకులు కలిసి శాలువ కప్పి సన్మానించారు. సీఈఓగా బాధ్యతలు చేరిన రవికుమార్ రైతులకు మరిన్ని మెరుగైన సేవలు చేపట్టాలని కోరారు. యాగంటిరాఘవేంద్ర,ప్రసాద్,శివ, పాల్గొన్నారు.

## సీఎం సహాయ నిధి పేదలకు వరం లాంటిది

**– సీఎం చెక్కులను టీడీపీ ఇంఛార్జీ పంపిణీ**



**మంత్రాలయం రూరల్, మేజర్ న్యూస్ :** సీఎం సహాయ నిధి పేదలకు వరం లాంటిదని మంత్రాలయం టీడీపీ ఇంచార్జ్ ఎన్. రాఘవేంద్రరెడ్డి పేర్కొన్నారు. మంత్రాలయం మండల పరిధిలోని మాధవరం గ్రామంలో 28మందికి సీఎం రిలీఫ్ ఫండ్ చె క్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఆంధ్రప్రదేశ్లోనే మొదటి సారిగా ఎక్కువగా సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు మంత్రాలయం నియోజకవర్గానికి మంజూరైనట్లు తెలిపారు. 28మంది లబ్దిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల రూపంలో రూ.17లక్షల 22వేల 920లు పంపిణీ చేయడం జరిగింది. వైద్యం పరంగా ఆపదలో ఉన్న వారికి సకాలంలో చికిత్స కోసం అందిస్తున్న నిధులని, వీటిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. పార్టీలకతీతంగా సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందుకున్న లబ్దిదారులు ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాలుగు మండలాల టీడీపీ నాయకులు నరవ రమాకాంతరెడ్డి, చూడి ఉలిగయ్య, ఎన్.రఘునాథ్రెడ్డి, ఎన్.రామకృష్ణారెడ్డి, పల్లెపాడు రామిరెడ్డి, బసలదొడ్డి ఈరన్న, టిప్పుసుల్తాన్, జ్ఞానేష్ అడివప్ప గౌడ్, వెంకటపతి రాజు, నర్సిరెడ్డి, మల్లికార్జున, లబ్దిదారులు పాల్గొన్నారు.

## పేదలకు అల్పాహార విందు

**వెల్దుర్తి, మేజర్న్యూస్:** వెల్దుర్తి మేజర్ గ్రామపంచాయితీలో స్థానికంగా బుధవారం కీశే. దత్తసాయికుమార్నాయుడు 8వ జన్మదినాన్ని పురస్కరించుకొని, జ్ఞాపకార్థం పేదలకు అల్పాహార విందు ఏర్పాటు చేసినట్లు కుటుంబీకులు తెలిపారు. అనంతరం 44వ నెంబర్ జాతీయ రహదారి పక్కన 51 అడుగుల విగ్రహ నిర్మాణ పనులు చేస్తున్న కార్మికులకు నిత్యవసర వస్తువులలో ఒకటైన 25 కేజీల బియ్యం ప్యాకెట్ను హనుమాన్ జంక్షన్ వ్యవస్థాపకుడు గురుస్వామి రామాంజినేయులు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.

## ఘనంగా వైయస్ఆర్సిపి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**డోన్రూరల్, మేజర్న్యూస్:** పట్టణంలోని స్థానిక వైయస్ఆర్సిపి కార్యాలయం నందు బుధవారం వైయస్ఆర్సిపి ఆవిర్భావ దినోత్సవ వేడుకలను వైయస్ఆర్సిపి నేతలు, కార్యకర్తలు, శ్రేణులు ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా కార్యాలయం వద్ద కేక్ను కట్ చేసి అనంతరం పార్టీ జెండాను నాయకులు ఆవిష్కరించారు. అనంతరం పార్టీ అధినేత వైయస్.జగన్మోహన్రెడ్డి ఇచ్చిన పిలుపులో భాగంగా యువత పోరు కార్యక్రమానికి డోన్ మండల వైకాపా నేతలు, కార్యకర్తలు, నాయకులు నంద్యాల జిల్లా కేంద్రానికి తరలివెళ్ళారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మీట్ కార్పోరేషన్ మాజీ చైర్మన్ ఎం.శ్రీరాములు, డోన్ ఎంపిపి రేగటి రాజశేఖర్రెడ్డి, డోన్ మున్సిపల్ చైర్మన్ సప్తశైల రాజేష్, మున్సిపల్ వైస్ చైర్మన్ జాకీర్ హుస్సేన్, నంద్యాల జిల్లా వాలంటీర్ విభాగం అధ్యక్షుడు పోస్టు ప్రసాద్, మండల వైకాపా అధ్యక్షులు సోమేష్యాదవ్, పట్టణ వైకాపా అధ్యక్షుడు మల్లికార్జునరెడ్డి, డోన్ మార్కెట్యార్డు మాజీ చైర్మన్ టి.రామచంద్రుడు, కౌన్సిలర్లు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## గిరిజన మహిళపై దౌర్జన్యం దారుణం



**ప్యాపిలి, మేజర్న్యూస్:** ప్యాపిలి మేజర్ గ్రామ పంచాయితీ పరిధిలో నివాసం ఉంటున్న చిట్యాల మనోరమ అనే గిరిజన మహిళపై అధికార పార్టీకి చెందిన నాయకులు ధౌర్జన్యం చేసి, కులం పేరుతో దూషించడం దారుణమని రాష్ట్ర ఎరుకుల సంఘం మహిళా ఉపాధ్యక్షురాలు మనోరమ అన్నారు. ఈ సందర్భంగా ఆమె ప్యాపిలి సిఐ వెంకటరామిరెడ్డికి వినతిపత్రం సమర్పించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ తన భర్త చిట్యాల ఎల్లప్ప 293 సర్వే నెంబర్లో 7 సెంట్ల ప్లాటును డోన్ పట్టణానికి చెందిన మర్రి గోవిందరాజులు దగ్గర కొనుగోలు చేయడం జరిగిందన్నారు. అయితే సదరు ప్లాటుకు ఎటువంటి సంబంధం లేని ప్యాపిలి మండలం, ఎర్రగుంట్లపల్లె గ్రామానికి చెందిన బత్తుల రమేశ్వర్రెడ్డి(బత్తుల రమేష్రెడ్డి) అధికార పార్టీని అడ్డంపెట్టుకొని, తన రాజకీయ దండదండలతో ప్లాటు నాది అంటూ ధౌర్జన్యం చేయడం, రాజకీయ నాయకుల ద్వారా భయభ్రాంతులకు గురిచేయడం, ప్లాటును విడిచిపెట్టకపోతే చంపుతామని బెదిరించడం, కులం పేరుతో మహిళను దూషించారన్నారు. మనోరమపై దాడికి పాల్పడడానికి ముఖ్య కారకుడు పెనుబడి ఎరుకల మధుకుమార్ అని ఇతని పై కూడా చీటింగ్కేసు నమోదు చేసి, రమేష్ రెడ్డిపై ఎస్సి, ఎస్టీ కేసు నమోదు చేయాలని పోలీసులను ఆమె కోరారు.

## ప్రమాదవశాత్తు మేస్త్రీ మృతి

**అవుకుమేజర్,న్యూస్:** అవుకు మండలం చెన్నంపల్లె గ్రామంలో బుధవారం కరెంటు వైర్లు తగిలి ఇంటి నిర్మాణ మేస్త్రీ వేణుగోపాల్ (36) మృతి చెందడం జరిగింది. 108 ఈ.ఎం.టి జనార్ధన్ తెలిపిన వివరాల మేరకు బేతంచెర్ల మండలం బలపాలపల్లి గ్రామ కాపురస్తుడు వేణుగోపాల్ గత రెండు సంవత్సరాల క్రితం ఉపాధి కోసం అవుకు గ్రామం రావడం జరిగింది.



ఉపాధిలో భాగంగా ఇంటి నిర్మాణంలో మేస్త్రీగా పని చేస్తున్న వేణుగోపాల్ నిర్మాణ దశలో ఉన్న ఇంటిని నిర్మిస్తుండగా సమీపంలోని కరెంటు వైర్లకు తగలడంతో మృతి చెందినట్లు తెలిపారు. పోస్టుమార్టం నిమిత్తం అవుకు ప్రాథమిక వైద్యశాలకు తరలించడం జరిగిందన్నారు. మృతుడికి భార్య ఇద్దరు కుమారులు ఉన్నట్లు తెలిపారు.

# లక్షలు వెచ్చించి.. తుప్పు పట్టించి



- నాడు నేడు వస్తువులకు తుప్పు
- లక్షల రూపాయల సొమ్ము వృధా..
- అధికారులకు తెలిసినప్పటికీ నిర్లక్ష్య ధోరణి

**బండిఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** గత ప్రభుత్వం ప్రవేశపెట్టిన నాడు నేడు పనులకు సంబంధించిన మెటీరియల్ సరైన పద్దతుల్లో వినియోగించకపోవడంతో లక్షల రూపాయలు ఖరీదైన వస్తువులు అధికారుల నిర్లక్ష్య ధోరణి వల్ల ప్రభుత్వ సొమ్ముకు గండిపడింది. నాడు నేడు పనుల కోసం కొనుగోలు చేసే ఇనుప కడ్డీలు తుప్పు పట్టి దేనికి పనికి రాకుండా తయారయ్యాయి. సంబంధిత అధికారులకు కళ్లకు కట్టినట్లు కనిపిస్తున్నా మమ్ముల్ని ఎవరు అడగరుగా అన్నట్లుగా తయారయ్యారు. మండల కేంద్రమైన బండిఆత్మకూరులోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రహరీ గోడ నిర్మాణం కోసం గత ప్రభుత్వం నాడు నేడు పనుల్లో భాగంగా కొనుగోలు చేసిన ఇనుప కడ్డీలు తుప్పు పట్టాయి. ఇనుప కడ్డీలు ఎటువంటి పనులకు వినియోగించడానికి ఆస్కారం లేకుండా తుప్పు పట్టాయి. సంబంధిత అధికారులు చూసి చూడనట్లు వదిలేయడం పలు విమర్శలకు తావిస్తుంది. అంతే కాకుండా ఆ పనుల నిమిత్తం కొనుగోలు చేసిన సిమెంట్ బస్తాలు గడ్డలు కట్టి పనికి రాకుండా పోయాయి. లక్షల ప్రభుత్వ ధనాన్ని వృధా చేసినా జిల్లా స్థాయి ఉన్నతాధికారులు కన్నెత్తి చూడకపోవడం ఒక్కింత విస్మయానికి గురిచేస్తుంది. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి మండల వ్యాప్తంగా మిగిలిపోయిన ఇనుప కడ్డీలు, సిమెంట్ బస్తాలు, తదితర వస్తువులను గుర్తించి ప్రభుత్వ సొమ్ముకు గండి పడకుండా తగు జాగ్రత్తలు తీసుకుంటారో లేదో వేచిచూద్దాం.



ప్రహరీ గోడ నిర్మాణం కోసం కొనుగోలు చేసిన ఇనుప కడ్డీలు



చెత్తా చెదారంతో నిండిపోయిన కడ్డీలు



గడ్డలు కట్టిన సిమెంట్ బస్తాలు

## ఘనంగా మూగితాత ఉరుసు



**దేవనకొండ మేజర్ న్యూస్ :** దేవనకొండ గ్రామంలో కొలువైన దిగంబర దివానె మూగితాత ఉరుసు బుధవారం భక్తాదుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.స్వామి వారి అశ్వంతో గ్రామ పుర వీధుల గూండా ఊరేగింపుగా వెళుతూ భక్తాదులను ఆశీర్వదించారు.ఉరుసును పురస్కరించుకొని భక్తాదులు స్వామి వారికి పంచభక్ష పరమాణ్ణాలతో పాటు పొట్టేళ్లను బలిచ్చి నైవేధ్యంగా సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. భక్తాదులకు ఇబ్బందులు తలెత్తకుండా దర్గా కమిటీ పెద్దలు అన్ని సౌకర్యాలతో పాటు అన్నదానం ఏర్పాటు చేశారు.ఉరుసు సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా స్థానిక సిఐ వంశీనాథ్ పోలీసు పహరా ఏర్పాటు చేశారు.నేడు జియారత్ కార్యక్రమంతో ఉరుసు ఉత్సవాలు ముగుస్తాయని కమిటీ పెద్దలు తెలిపారు.

## ఇంటర్మీడీయట్ ప్రవేశాలకు దరఖాస్తు చేసుకోండి

**ఓర్వకల్లు, మేజర్ న్యూస్ :** ఏపి ఆదర్శ పాఠశాల 2025-26 విద్యా సంవత్సరానికి ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం ప్రవేశం కొరకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు పాఠశాల ప్రిన్సిపల్ జోషిలా వాట్స్ తెలిపారు. మొదటి సంవత్సరం ప్రవేశం కొరకు ఆన్‌లైన్ ద్వారా ఎంపిసి,బైపిసి, ఎంఈసి,సిఇసి గ్రూపుల్లో ఉచిత విద్య పొందుటకు ప్రభుత్వ గుర్తింపు పొందిన పాఠశాలలో 10వ తరగతిలో ఉత్తీర్ణులైన విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఓసి,బిసి,ఈడబ్ల్యుఎస్ విద్యార్థులు రూ.200, ఎస్‌సి,ఎస్‌టి విద్యార్థులు రూ.150లు చెల్లించాలన్నారు. పదవ తరగతి మార్కుల ఆధారంగా అడ్మిషన్లు జరుగుతాయన్నారు. మరిన్ని వివరాలకు పాఠశాల ప్రిన్సిపల్, మండల విద్యాధికారులను సంప్రదించాలన్నారు.

## హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంకు సేవలు అభినందనీయం

### – మాజీ రాజ్యసభ సభ్యులు టీజీ వెంకటేష్



**కర్నూలు స్పోర్ట్స్, మేజర్‌న్యూస్ :** హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు వినియోగదారులకు అందిస్తున్న సేవలు అభినందనీయమని మాజీ రాజ్యసభ సభ్యులు టీజీ వెంకటేష్ అన్నారు. బుధవారం స్థానిక కొత్త బస్టాండ్ దగ్గర హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు నూతన బ్రాంచ్‌ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా టీజీ వెంకటేష్ మాట్లాడుతూ హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు స్థాపించిన అనతికాలంలోనే బ్యాంకింగ్ రంగంలో విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చి ప్రజల మన్ననలు పొందిందన్నారు. ప్రజలకు మెరుగైన సేవలు అందిస్తూ శాఖలను విస్తరించడం అభినందనీయమన్నారు. మన ప్రాంతంలో డిపాజిట్లు తక్కువగా, చెల్లింపులు ఎక్కువగా ఉంటాయని అయినప్పటికీ దేశంలో వివిధ ప్రాంతాలలో సేకరించిన డిపాజిట్లు ఇక్కడ వ్యాపారం చేసే వారికి బ్యాంకు ద్వారా చేయూతనిస్తున్న యాజమాన్యానికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఇప్పటికే 50లక్షలకు పైగా ఖాతాదారులు ఉన్నప్పటికీ హెచ్‌డిఎఫ్సి బ్యాంక్ మరింత అభివృద్ధి చెందాలని కోరుకుంటున్నానని టీజీ వెంకటేష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ సిబ్బంది విజయమోహన్‌రెడ్డి, శశాంక్,సుందరం, వేణుగోపాల్‌రెడ్డి, రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## పోసానికి కోర్టు బెయిల్ ఇచ్చినా గుంటూరుకు తీసుకెళ్లిన సిఐడి

**కర్నూలు క్రైం, మేజర్‌న్యూస్ :** ప్రముఖ నటుడు,రచయిత, వైసిపి నేత పోసాని కృష్ణ మురళీకి కర్నూలు జిల్లా కోర్టు బెయిల్ ఇచ్చినా మరో కేసులో గుంటూరు సిఐడి పోలీసులు పిటి వారెంట్ వేసి కర్నూలు జైలు నుండి బుధవారం గుంటూరుకు తరలించారు. గత వారం రోజులుగా కర్నూలు జైలులో ఉంటూ వివిధ స్టేషన్లకు పిటి వారెంట్‌ల కింద తిరుగుతున్న పోసాని కృష్ణమురళీ విడుదలకు బ్రేక్ పడింది. ఇక్కడి నుండి తీసుకెళ్లిన గుంటూరు సిఐడి పోలీసులు గుంటూరు జిల్లా కోర్టులో ప్రవేశపెట్టనున్నారు. పోసానిని సిఐడి పోలీసులు వర్చువల్‌గా ప్రవేశపెట్టాలని అనుకున్నారు. అయితే ఫిజికల్‌గా ప్రొడ్యూస్ చేయాలని కోర్టు చెప్పడంతో గుంటూరు సిఐడి అధికారుల సూచన మేరకు కర్నూలు సిఐడి పోలీసులు కర్నూలు జిల్లా జైలుకు వచ్చి బుధవారం మధ్యాహ్నం 3గంటల ప్రాంతంలో పోసానిని గుంటూరుకు తరలించారు.



పోసానిని గుంటూరుకు తరలిస్తున్న దృశ్యం

## సదరం షెడ్యూల్ మార్పు



**కర్నూలు క్రైం, మేజర్‌న్యూస్ :** ఎన్‌టిఆర్ భరోసా పెన్షన్ రీ వెరిఫికేషన్ పనిరోజుల్లో మార్పు చేస్తున్నట్లు ఆసుపత్రి సూపరింటెండెంట్ వెంకటేశ్వర్లు బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. కర్నూలు ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి షెడ్యూల్ ఎన్‌టిఆర్ భరోసా రీ వెరిఫికేషన్ పెన్షన్ స్కీం, వికలాంగుల పెన్షన్ వెరిఫికేషన్‌కు సంబంధించిన సదరం క్యాంపు షెడ్యూల్‌ను మార్చామని క్యాంపుకు వచ్చే ఆర్థో, ఈఎన్‌టి, సైకియాట్రి కేసుల నుండి వచ్చే పేషెంట్లు సోమ,మంగళవారాల్లో ఓపిలు అధికంగా ఉన్నందున ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ప్రతి బుధ,గురు,శుక్రవారాల్లో ఎన్‌టిఆర్ భరోసా పెన్షనరీ వెరిఫికేషన్ జరుగుతుందన్నారు. ఎన్‌టిఆర్ భరోసా పెన్షనరీ కొరకు వచ్చే ప్రజలు వారివెంట ఆధార్,రేషన్ కార్డులు,సదరంకు సంబంధించిన సర్టిఫికెట్లను తీసుకురావాలని ఆయన సూచించారు.

## పల్లె నిద్ర కార్యక్రమాలు ప్రారంభం



**కర్నూలు క్రైం, మేజర్‌న్యూస్ :** జిల్లాలో ప్రతిరోజు ఆరు గ్రామాల్లో పల్లెనిద్ర(రాత్రిబస) కార్యక్రమాలు బుధవారం ప్రారంభించినట్లు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పల్లెనిద్రలో భాగంగా జిల్లాలోని ఆయా గ్రామాల్లో పోలీస్ అధికారులు పల్లెనిద్ర చేసినట్లు తెలిపారు. పల్లెనిద్రలో పోలీస్ అధికారులు గ్రామస్తులతో మాట్లాడి ప్రస్తుత పరిస్థితులపై ఆరాతీస్తున్నారన్నారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగించే వ్యక్తుల పట్ల కఠినంగా చర్యలు తీసుకుంటామన్నారు. ఎవరైన గొడవలకు పాల్పడినా,అసాంఘిక కార్యక్రమాల జోలికి వెళ్లినా చట్టపరమైన చర్యలు ఉంటాయని ఆయన హెచ్చరించారు. ఎవరైనా సైబర్ నేరాల బారిన పడితే 1930కి కాల్ చేసి సమాచారం అందించాలన్నారు. గ్రామాల్లో ఎలాంటి అసాంఘిక కార్యక్రమాలు జరుగకుండ చూసుకునే బాధ్యత పోలీసులపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు,యువత,పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

సూర్య



# పేదరిక నిర్మూలన కోసం ఏర్పడ్డ పార్టీ వైకాపా

**★ఘనంగా 15వ ఆవిర్భావ వేడుకలు**



**పార్టీ కార్యాలయం ముందు కేక్ కట్ చేస్తున్న దృశ్యం**

**ఎమ్మిగనూరు, మేజర్‌న్యూస్ ప్రతినిధి :** రాష్ట్రంలో పేదలకు అండగా ఉండాలనే సంకల్పంతో పాటు గాంధిజీ కలలుగన్న గ్రామస్వరాజ్యం వైపుకు అడుగులు వెయ్యాలన్న లక్ష్యంగా 15 ఏళ్ల క్రితం మన రాజన్న ముద్దుబిడ్డ వైఎస్ జగన్మోహన రెడ్డి వైకాపాను ఏర్పాటు చేశారని వైకాపా జిల్లా వివిధ విభాగాల చైర్మన్ , మాజీ రాష్ట్ర వీరశైవ లింగాయిత్ కార్పోరేషన్ చైర్మన్ వై.రుద్రగౌడు పేర్కొన్నారు. బుదవారం ఎమ్మిగనూరు నియోజకవర్గం సమన్వయ కర్త, కర్నూలు పార్లమెంట్ మాజీ సభ్యురాలు బుట్టా రేణుక ఆదేశాల మేరకు వైకాపా కార్యలయం ఆవరణలో పార్టీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం పార్టీ నేతలు, కార్యకర్తల మద్య కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలుపుకున్నారు. అక్కడి నుండి వైకాపా కూడలి చేరుకుని రాజన్న హమారాహై.. జగనన్న న్యాయకత్వం వర్ధిల్లాలి అని అంటూ నినాదాలు చేసి గజమాలలు వేసి నివాళ్లు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎమ్మి గనూరులో 2029 ఎన్నికల్లో వైకాపా జెండాను ఎగరెయ్యడానికి అందరం కలిసికట్టుగా శ్రమించాలన్నారు . జగనన్న ఆశయం మనందరిలో ఉందనే నిరూపణ చేసుకోవడానికి కూడా రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో వైకాపా సత్తా చాటడానికి పాలక కూటమి ప్రభుత్వం వైపల్యాలను ఎండగట్టాలన్నారు. ఇందుకు గాను పార్టీ శ్రేణులు ప్రజల మద్య కలిసికట్టుగా తిరగాలన్నారు. కూటమి పాలనలో అములు చెయ్యని హామీలపై యువత గళం విప్పాలన్న మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి పిలుపుతో యువతపోరు లో బాగంగా పెద్దెత్తున ఎమ్మిగనూరు పార్టీ సమన్వయకర్త బుట్టా రేణుక ఆద్వర్యంలో పెద్దెత్తున వాహనాల్లో కర్నూలు కలెక్టరేట్‌కు పార్టీ శ్రేణులు బయలుదేరారు. ఈ కార్యక్రమంలో పార్టీ కన్వీనర్లు నాగేశప్ప, శివారెడ్డిగౌడు, మున్సిపల్ కౌన్సిల్ సభ్యులు , వివిద విభాగాల అద్యక్షులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# టిబి రహిత సమాజం నిర్మిద్దాం..



**పాములపాడు మేజర్ న్యూస్ :** మండలంలోని ఇస్కాల గ్రామంలో ఆత్మకూరు టిబి యూనిట్ సూపర్వైజర్ చెరుకు రవికుమార్ ఆధ్వర్యంలో ప్రజలకు క్షయవ్యాధి పై కల్పించారు. అవగాహన కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా సర్పంచ్ మౌలాలి మాట్లాడుతూ ఆరోగ్యం సిబ్బంది ఇచ్చే సూచనలు పాటించి, టి బి రహిత పంచాయతీగా చెయ్యాలని పిలుపునిచ్చారు. సూపర్వైజర్ రవికుమార్ మాట్లాడుతూ పోషకాహార లోపం ఉంటే వయస్సు లింగ తారతమ్యం లేకుండా టిబి బారిన పడే అవకాశం ఉందని తెలిపారు. క్షయ వ్యాధి లక్షణాలను వివరిస్తూ పాములపాడు, ఆత్మకూరు ప్రభుత్వ ఆసుపత్రిలో మూడు వేల రూపాయల విలువైన గళ్ళ నమూనా పరీక్షలను ఉచితంగా చేస్తున్నారని తెలిపారు. వ్యాధి నిర్ధారణ అయిన వెంటనే ఉచితంగా మందులు డాట్ పద్ధతిలో వ్యాధిగ్రస్తునికి అందిస్తున్నారని తెలిపారు. ధూమపానం మద్యపానం గుట్కాకైని అలవాట్లకు దూరంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎం ఎల్ హెచ్ పి సింధూర, కార్యకర్తలు, బోయ మల్లయ్య, అబ్రహం, భరత్ రెడ్డి గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# టి.గోకులపాడులో వైభవంగా శ్రీ పెద్దమ్మ అమ్మవారి ఉత్సవాలు





**కృష్ణగిరి,మేజర్‌న్యూస్ :** మండల పరిధిలోని టి.గోకులపాడు గ్రామంలో వెలసిన శ్రీ పెద్దమ్మ అమ్మవారి ఉత్సవాలు బుధవారం వైభవంగా నిర్వహించారు. శ్రీ పెద్దమ్మ అమ్మవారిఉత్సవాలతోపాటుశ్రీ చిన్నమ్మ, శ్రీ కర్రెమ్మ మాతలకు ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. అంతకు ముందుగా సోమవారం ఉదయం 6 గంటలకు గణపతి పూజతో అమ్మవారి ఉత్సవాలు మొదలైయ్యాయి. మంగళవారం శ్రీ పెద్దమ్మ అమ్మవారు, శ్రీ చిన్నమ్మ,శ్రీ కర్రెమ్మ మాతలకు నైవేద్యం సమర్పించారు. అలాగే బుధవారం బోనాల కార్యక్రమం నిర్వహించి మొక్కులు తీర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు,భక్తాదులు,పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# వైభవంగా శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి రథోత్సవం

**-: స్వామి కి పూజలు చేసిన గిత్త జయసూర్య**

**-: రథోత్సవానికి హాజరైన మాండ్ర ,ఎమ్మెల్యే**



**నందికొట్కూరు రూరల్ మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని కొణిదేల గ్రామంలో బుధవారం శ్రీభ్రమరాంబ మల్లికార్జున స్వామి రథోత్సవ కార్యక్రమం గ్రామ సర్పంచ్ కొంగర నవీన్,ఆలయ ధర్మ కర్త ఎస్ .కిరణ్‌కుమార్,ఈఓ కార్తీక్ ఆధ్వర్యంలో అంగరంగవైభవంగా వందలాది భక్తుల మధ్య ఓం నమశ్శివాయ అంటూ రథం లాగుతూ ముందుకు కదిలించారు. ఆలయ అర్చకులు సుబ్రమణ్యం శర్మ, విజయ భాస్కర్ స్వామి ఉత్సవ విగ్రహాలను రథంలో ఉంచి వేద మంత్రోచ్చారణల మధ్య ప్రత్యేక పూజలు నిర్వహించారు. రథోత్సవం కార్యక్రమానికి ముఖ్య అతిథులగా నందికొట్కూరు ఎమ్మెల్యే గిత్త జయసూర్య, నంద్యాల పార్లమెంట్ టీడీపీ ఇంచార్జి మాండ్ర శివానందరెడ్డి లు హాజరయ్యారు. ముందుగా భ్రమరాంబ మల్లికార్జున అమ్మ వార్లను దర్శించుకుని ప్రత్యేక పూజాలు నిర్వహించారు. రథోత్సవాన్ని తిలకించేందుకు చుట్టుపక్కల గ్రామాలైన నాగటూరు, బిజినేముల, పగిడ్యాల మండలంలోని నెహ్రూనగర్, ముచ్చుమర్రి, పగిడ్యాల గ్రామాల నుంచి అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చారు. స్వామి వారిని దర్శించుకుని పూజలు నిర్వహించారు. జాతర సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఆత్మకూరు డీఎస్పీ సూచన మేరకు నందికొట్కూరు పట్టణ సీఐ ప్రవీణ్ కుమార్‌రెడ్డి,రూరల్ సీఐ సుబ్రహ్మణ్యం ఆధ్వర్యంలో నందికొట్కూరు ఎస్సై లు చంద్రశేఖర్, సురేష్ ముచ్చుమర్రి ఎస్సై శరత్ కుమార్ రెడ్డి , బ్రాహ్మణ కొట్కూరు ఎస్సై తిరుపాలు , మిడుతూరు ఓబులేసు లు పోలీస్ సిబ్బంది బందోబస్తు చర్యలు చేపట్టారు. కార్యక్రమంలో ఉప సర్పంచి భాస్కర్ రెడ్డి, ఎంపీటీసీ చందమాల సురేష్, ఆలయ కమిటీ సభ్యులు కొంగర రాజేష్, ప్రమీలమ్మ, విజయలక్ష్మి, లక్ష్మి నారాయణ, గోపాల్, రామేశ్వరమ్మ , రైతు సంఘం నాయకులు, కమిటీ సభ్యులు రంగస్వామి, చేపల మహేష్, బాలన్న, బెస్త రాజు. కొంగర అయ్యన్న, గ్రానెట్ కొంగర రాజు, గోగుల నాగ శేషులు, చేపల మహేశ్వర, పి.పుల్లయ్య, పర్వతాలు, బోయ నరసింహ, సిద్దయ్య ,కొంగర దావీదు, దాసరి నాగరాజు, బండారు గోపాల్, నాగన్న, కొంగర అయ్యన్న, మదారి గోపాల్, మల్లెపోగు చిట్టెన్న, పూజారులు నాగలక్ష్మయ్య, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# అసంపూర్తి గృహాలకు అదనపు ఆర్థిక సాయం



**లబ్ధిదారులకు అవగాహన కల్పిస్తున్న ఎంపీడీఓ**

**చాగలమర్రి, మేజర్ న్యూస్ :** అసంపూర్తి ఇళ్ల నిర్మాణాలకు రాష్ట్ర ప్రభుత్వం అదనపు ఆర్థిక సాయం అందిస్తున్నట్లు ఎంపీడీఓ రాజేంద్రప్రసాద్ తెలిపారు. బుధవారం చాగలమర్రి పట్టణంలోని కస్తూరిభా లే అవుట్లలోని గృహనిర్మాణాలను పరిశీలించి లబ్ధిదారులకు అవగాహన కల్పించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ ఎస్సీ, బీసీ, ఎస్టీ, పీవీటీజీ (చెంచు)లకు గృహాలు మంజూరై నిర్మాణాలు వివిధ దశల్లో ఉంటే వాటిని పూర్తి చేయడానికి అదనపు ఆర్థిక సహాయం అందించేందుకు అనుమతిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిందన్నారు. ప్రస్తుత యూనిట్ విలువ రూ. 1.80 లక్షలకు అదనంగా ఎస్సీ, బీసీలకు రూ. 50 వేల చొప్పున,ఎస్టీలకురూ. 75 వేలు, పీవీటీజీ (చెంచు)లకు రూ. లక్ష చొప్పున అదనపు సాయం అందిస్తున్నట్లు తెలిపారు. అసంపూర్తి గృహనిర్మాణాలకు సంబంధించిన లబ్ధిదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక కార్యక్రమం లో హౌసింగ్ ఏఈ నరసింహరావు,వర్క్ఇన్‌స్పెక్టర్ ఓబులేసు,ఇంజనీరింగ్ సహాయకులు పాల్గొన్నారు.

# అగ్రహారంలో త్రాగునీటి సమస్య



**పంటపోలాల నుంచి త్రాగునీటిని తీసుకువస్తున్న అగ్రహారం గ్రామస్తులు**

**గోనెగండ్ల, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని అగ్రహారం గ్రామంలో గత నాలుగు రోజులుగా తాగునీటి సమస్య తీవ్రమైంది. దీంతో గ్రామస్తులు గ్రామ శివార్లలోని పంట పొలాలలో ఉన్న బావులు, బోర్లనుంచి దొబ్బుడు బండ్లపై నీటిని తీసుకువస్తున్నారు. గ్రామంలో బోరు పనిచేయక పోవడం, పైప్ లైన్ సక్రమంగా లేక పోవడంతో ఈ సమస్య ఏర్పడింది. తాగునీటి సమస్య కారణంగా గ్రామానికి 2కిలోమీటర్ల దూరంలో ఉన్న బావులు, బోర్ల నుంచి నీటిని దొబ్బుడు బండ్లపై బిందెలతో నీటిని తీసుకురావాల్సిన పరిస్థితి ఏర్పడిందని గ్రామస్థులు తెలుపుతున్నారు. సంబందిత అధికారులు స్పందించాలని గ్రామస్థులు కోరుతున్నారు. ఈ విషయం పై గ్రామ పంచాయతీ కార్యదర్శి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ గత రెండు రోజులుగా గ్రామంలో బోరు సక్రమంగా పనిచేయ లేదని అందుకుగాను సమస్య ఏర్పడిందని బుధవారం బోరును మర్మత్తు చేశామని ఇక వైడ్లెన్ పనులు చేపట్టామని రెండు మూడు రోజులలో పనలు పూర్తి అవుతాయని పనులు పూర్తి అయితే ఇక తాగునీటి సమస్య ఉండదని తెలిపారు.

# వ్యక్తిగత పరిశుభ్రతతోనే సంపూర్ణ ఆరోగ్యం

**ప్రభుత్వ హోమియో వైద్యశాల డాక్టర్ భారతి**



**వైద్యులు, రోగులతో ప్రతిజ్ఞ చేయిస్తున్న డాక్టర్ భారతీ**

**వెల్దుర్తి, మేజర్‌న్యూస్‌:** పరిసరాలు, వ్యక్తిగత పరిశుభ్రతతోనే సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని ప్రభుత్వ హోమియో వైద్యశాల డాక్టర్ భారతి అన్నారు. స్వచ్ఛ ఆంధ్ర.. స్వచ్ఛ జీవస్ కార్యక్రమంలో భాగంగా బుధవారం స్థానిక వైద్యశాల నందు డాక్టర్లు, రోగులతో కలిసి ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ చేతి శుభ్రతపై రోగులకు, ప్రజలకు అవగాహన కల్పించామన్నారు. వ్యక్తిగత పరిశుభ్రత పరిసరాల పరిశుభ్రత, ముఖ్యమైన వాటి గురించి, పరిశుభ్రత వలన రోగాల నుండి మనల్ని రక్షించుకోవచ్చని, అంటురోగాల భారిన పడకుండా జాగ్రత్తలు తీసుకోవడం మంచిదన్నారు.

# యువత పోరు ధర్నా తాడేపల్లి లో జగన్ ఇంటి ముందు చేయండి..

**టిడిపి సీనియర్ నాయకుడు మాజీ మండల అధ్యక్షులు వంగాల శ్రీనివాస్ రెడ్డి**

**గడివేముల మేజర్ న్యూస్:** గత ఐదు సంవత్సరాలో వైసీపీకి గుర్తుకురాని ఫీజు రీయింబెంట్ ఇప్పుడు గుర్తుకొచ్చిందా అని తాడేపల్లి లో జగన్ ఇంటి ముందు యువత పోరు ధర్నా చేపట్టాలని టిడిపి సీనియర్ నాయకుడు మాజీ మండల అధ్యక్షులు వంగాల శ్రీనివాస్ రెడ్డి విమర్శించారు. బుధవారం నాడు విలేకరులతో మాట్లాడుతూ ఫీజు రియల్ మెంట్, వసతి దీవెన సకాలంలో చెల్లించని మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఇప్పుడు నిరసనకు పిలుపునివ్వడం హాస్య స్పందనంగా ఉందన్నారు. జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు గుర్తుకురాని ఫీజు రీయంమెంట్, వసతి దీవెన అధికారం కోల్పోయినాక గుర్తుకురావడం ఆశ్చర్యంగా ఉందన్నారు. 2014-2019 సంవత్సరంలో టిడిపి ప్రభుత్వంలో విద్యార్థుల తరపున పూర్తి ఫీజులు నేరుగా కళాశాల యాజమాన్యానికి అందజేశారని గుర్తు చేశారు. కానీ మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి మాత్రం ప్రచార ఆర్భాటంతో విద్య జీవన, వసతి దీవెన అంటూ విద్యార్థులను వారి తల్లిదండ్రులను మోసం చేశాడని మండిపడ్డారు. గత వైసిపి ప్రభుత్వం లో ఫీజు రీయింమెంట్, వసతి దీవెన రాక కళాశాల యాజమాన్లు విద్యార్థులకు వేధించారని గుర్తు చేశారు. కొన్నిచోట్ల హాల్ టికెట్లు నిలిపివేసి పరీక్షలు రానీయకుండా విద్యార్థులను ఇబ్బందులకు గురి చేశారని తెలిపారు. జీవో నెంబర్ 77ను తీసుకువచ్చి పేద, మధ్యతరగతి విద్యార్థులను విద్యకు దూరం చేసి రాష్ట్రంలో విశ్వవిద్యాలయాలలో విద్యార్థుల ను చదుకోకుండా చేసింది జగన్మోహన్ రెడ్డి అని అన్నారు. గత వైసిపి ప్రభుత్వం లో పెండింగ్లో 3480 కోట్లు ఉందని, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత 780 కోట్ల రూపాయలు నేరుగా కళాశాల యాజమాన్యానికి చెందిన ఖాతాలో జమ చేశారని తెలిపారు. వైసిపి చేసిన తప్పులను కూటమి ప్రభుత్వం సరి చేస్తే నైతిక బాధ్యత లేకుండా ఫీజు ఫోరుతో విద్యార్థులను మరోసారి మోసం చేస్తున్నారని తెలిపారు.



**ఈ నెల 22 తేదీన నంద్యాలలో**

# మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ షోరూం ప్రారంభం

**టీడీపీ నంద్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి నశ్యం మహమ్మద్ ఫిరోజ్ కు ఆహ్వానం**




**నంద్యాల టౌన్ మేజర్ న్యూస్ :** పట్టణంలో ఈనెల 22వ తేదీన దేశవ్యాప్తంగా ప్రసిద్ధి గాంచిన మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ షోరూం ఘనంగా ప్రారంభం కానుంది. ఈ కార్యక్రమానికి తెలుగుదేశం పార్టీ నంద్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి నశ్యం మహమ్మద్ ఫిరోజ్ ముఖ్య అతిథిగా హాజరవ్వాలని నంద్యాల బ్రాంచ్ నిర్వాహకులు ఆహ్వాన పత్రిక అందజేశారు.

## ఘనంగా వైసిపి వ్యవస్థాపక దినోత్సవ వేడుకలు

**జెండా ఆవిష్కరించిన మాజీ ఎమ్మెల్యే గంగుల నాని, భూమా కిషోర్ రెడ్డి**



జెండా ఆవిష్కరిస్తున్న దృశ్యం

**ఆళ్లగడ్డ , మేజర్ న్యూస్ :** స్థానిక వైసిపి కార్యాలయంలో వైసిపి పదహైదు సంవత్సరాల ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ముందుగా దివంగత ముఖ్యమంత్రి వైయస్సార్ చిత్రపటానికి పూలమాలవేసి మాజీ ఎమ్మెల్యే గంగుల నాని, తాలూకా వైసిపి నాయకులు భూమా కిషోర్ రెడ్డిలు నివాళులర్పించారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే గంగుల నాని వైసీపీ జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసిపి ఆవిర్భవించి 15 సంవత్సరాల అయిందని అన్నారు. వైసిపి ప్రభుత్వం బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసమే పాటుపడడం జరిగిందన్నారు. వైసిపి చెప్పిందంటే చేసి చూపిస్తారని ప్రజల నమ్మకం అన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలో వచ్చిన టువంటి వ్యవస్థలన్నీ నిర్వీర్యమయ్యాయి అన్నారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు కౌన్సిలర్ గోట్లూరు ,సుధాకర్ రెడ్డి, చంద్రమోహన్ రెడ్డి, డాక్టర్ సురేంద్రనాథ్ రెడ్డి, గోపాల్ రెడ్డి, చాగలమర్రి చిన్న వీరభద్రుడు, రమేష్ గౌడ్, కేకే తదితరులు పెద్ద సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## శ్రీ సీతా రామ లక్ష్మణ సమేత ఆంజనేయ స్వామి విగ్రహాల ఊరేగింపు



**కృష్ణగిరి,మేజర్‌న్యూస్ :** మండల కేంద్రమైన కృష్ణగిరి గ్రామంలో బుధవారం సాయంత్రం శ్రీ సీతా రామ లక్ష్మణ సమేత ఆంజనేయ స్వామి విగ్రహాల ఊరేగింపును ఘనంగా నిర్వహించారు. గ్రామస్తులతో పాటు భక్తాదులు పెద్ద ఎత్తున పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## పలుకూరు పంచాయతీలో వేలం పాటలు పూర్తి

**బనగానపల్లెరూరల్,న్యూస్ః** బనగానపల్లె మండల పరిధిలోని పలుకూరు మేజర్ గ్రామ పంచాయితీలో దినవారపు మార్కేట్, బండ్ల మెట్టకు సంబంధించిన వేలాలను బుధవారం నాడు ఈ.ఒ బాలాంజనేయులు ఈ.ఒ.ఆర్డీ సతీష్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ వేలాల్లో దినవారపు మార్కేట్ 77,500 రూపాయలకు బండ్ల మెట్ట 17,52,000వేల రూపాయలకు వేలంలో దక్కించుకున్నారు.



వేలాలు నిర్వహిస్తున్న దృశ్యం

గత సంవత్సరం దినవారపు మార్కేట్ 66,000వేల రూపాయలకు బండ్ల మెట్ట 15,40,000రూపాయలు రాగా 2025-2026 సంవత్సరానికి 2,23,550 రూపాయలు అదనపు ఆదాయం వచ్చినట్లుగా వారు తెలిపారు.

## నాటుసారా నిర్మూలనకు అందరి సహకారం అవసరం



ప్రజలకు అవగాహన కల్పిస్తున్న అధికారులు

**వెల్దుర్తిరూరల్, మేజర్‌న్యూస్ః** ఎందరో జీవితాలను, కుటుంబాలను నాశనం చేసిన నాటుసారా నిర్మూళనకు ప్రతి ఒక్కరి సహకారం ఎంతో అవసరమని, మనమందరం కలిసి నాటుసారాను పూర్తిగా నిర్మూళించేందుకు కృషి చేయాలని ప్రొహిబిషన్, ఎక్సైజ్ ఇన్స్‌పెక్టర్‌లు అన్నారు. నాటుసారా నిర్మూలన కొరకు ప్రభుత్వం నవోదయ కార్యక్రమాన్ని రూపొందించింది. అందులో భాగంగా బుధవారం మండల పరిధిలోని వెల్దుర్తి, పుల్లగుమ్మి గ్రామాలలో నాటుసారా నిర్మూళనపై ప్రజలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సారా అమ్మడం మానేస్తే అటువంటి వారికి జీవనభృతి కల్పిస్తామన్నారు. నాటుసారా వల్ల జీవితాలతో పాటు కుటుంబాలు చిన్నాభిన్నం అవుతాయన్నారు. ఈ కార్యక్రమంలో ఏసి హనుమంతరావు, ఎస్‌టిఎఫ్ ఏసి సుధాకర్‌రెడ్డి, ఈఎస్ సుధీర్‌బాబు, తహశిల్దార్ చంద్రశేఖర్‌వర్మ, ఎంపిడిఓ సుభాషిణీ, జడ్పిటిసి, ఏఎస్సై, సిబ్బంది గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

## నౌలకల్‌లో భూరీసర్వే పై ఆకస్మీక సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్ తనిఖీ

**పెద్దకడుబూరు మేజర్ న్యూస్ :** పెద్దకడుబూరు మండల పరిధిలోని నౌలకల్‌లో గ్రామంలో జరుగుతున్న భూ రీసర్వేకు సంబంధించిన రికార్డులను గురువారం అదోని సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. అలాగే భూరీసర్వే త్వరితగతిన పూర్తి చేయాలని సంబంధిత సిబ్బందికి సూచించారు. అలాగే మండల కేంద్రమ్కెన పెద్దకడుబూ రు గ్రామంలో పెట్రోలుబంకు ఏర్పాటుకు సంబంధించిన స్థలాన్ని కూడా ఆయన పరిశీలించారు. అనంతరం హనుమాపురం గ్రామంలో సర్వే నెంబరు 1161లో ఉన్న భూమిని ఇండస్ట్రీయల్ కోసం కేటాయించిన స్థలాన్ని కూడా ఆయన పరిశీలించారు. ఈయన వెంట పెద్దకడుబూరు మండల తాహశీల్దారు గీతాప్రియదర్శిని. ఎం.ఆర్.ఐ .జెర్మియా. విఆర్వో విక్రమ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



భూరీసర్వే రికార్డులను పరిశీలిస్తున్న అదోని సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్

## అండర్ పాస్ నిర్మాణం వద్దు..నేషనల్ హైవే సేఫ్టీ కమిటీ సూచనలే ముద్దు



జాతీయ రహదారిపై నిరసన తెలుపుతున్న గ్రామస్తులు

**పాములపాడు, మేజర్ న్యూస్ :** పాములపాడు మండల పరిధిలోని ఎర్ర గూడూరు గ్రామంలో అండర్పాస్ బ్రిడ్జి నిర్మాణం వద్దని గ్రామస్తులు ఆందోళన చేపట్టారు కర్నూలు గుంటూరు జాతీయ రహదారి ఎర్రగుడూరు గ్రామం నుంచి వెళ్తుంది అయితే ఇంతకుముందు కొంతమంది అండర్ పాస్ కావాలని మరి కొంతమంది వద్దని నేషనల్ హైవే అధికారులకు వినతి పత్రాలు అందించారు అయితే ప్రస్తుతం అండర్ పాస్ వంతెన నిర్మాణం జరుగుతుందని పాత అలైన్మెంట్లో ప్రకారమే రోడ్డు వేసుకోవాలని కొత్తగా కొంతమంది వ్యక్తుల కోసం అండర్పాస్ వంతెన నిర్మాణం వద్దని మెజార్టీ ప్రజలు అండర్పాస్ వంతెన వద్దంటున్నారని అన్నారు అండర్ పాస్ వంతెన ఏర్పడితే గ్రామం అభివృద్ధి వెనుక పడుతుందని గ్రామ అభివృద్ధిని అడుక్కోవద్దని అధికారులను రాజకీయ నాయకులను కోరుతున్నారు . నేషనల్ హైవే సేఫ్టీ కమిటీ సూచనలను పాటించకుండా నిర్మాణం చేపడుతున్నారని అన్నారు తక్షణమే అధికారులు నాయకులు స్పందించి రోడ్డును పాత డీపీఆర్ ప్రకారమే నిర్మాణం చేపట్టాలని కోరారు.

## వైభవోపేతంగా శ్రీ ప్రహ్లాద వరదస్వామి, అమృతవల్లి అమ్మవార్ల కళ్యాణోత్సవం

(మొదటి పేజి తరువాయి)





అర్చకులుఎదుర్కోల కార్యక్రమం నిర్వహించారు. అర్చకులు స్వామి అమ్మవార్ల పూలమాలలను తలపై ఉంచుకొని నృత్యం చేసిన తీరు చూపరులను ఆకట్టుకుంది. అనంతరం ఊరేగింపుగా కళ్యాణ మండపం వద్దకు చేరుకున్న స్వామి అమ్మవార్లకు ఆలయ ప్రధాన అర్చకులు కిడాంబి వేణుగోపాలాచార్యులు, అర్చక బృందం పీఠాధిపతి స్వామి ఆధ్వర్యంలో కళ్యాణం తంతు గావించారు. సాంప్రదాయం ప్రకారం నాంది, పురుష సూక్తం, ఉపనయనాది కార్యక్రమాల తంతు ముగియగానే కంకణ ధారణ, జీలకర్ర బెల్లం కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం వేలాది మంది తిలకిస్తుండగా మాంగల్య ధారణ తంతు జరిగింది. అనంతరం స్వామి అమ్మవార్ల పాదాల చెంతన అర్చకులు ముత్యాల తలంబ్రాలు పోశారు.

**ఎగువ అహోబిలంలో :** ఎగువ అహోబిలంలో బ్రహ్మోత్సవాలలో భాగంగా తొమ్మిదవ రోజైన బుధవారం ఉత్సవమూర్తి శ్రీ జ్వాల నరసింహ స్వామి, శ్రీదేవి, భూదేవి అమ్మవార్లను ప్రత్యేకంగా అలంకరించి పూజలు నిర్వహించారు. అనంతరం ఉత్సవ మూర్తులను పల్లకిలో కొలువుంచి ఆలయ మాడ వీధుల గుండా గ్రామోత్సవం నిర్వహించారు. మధ్యాహ్నం ఉత్సవమూర్తులకు తొట్టి తిరుమంజనం నిర్వహించారు. ఉత్సవ మూర్తులను తొట్టిలో కూర్చుండబెట్టి పూజలు నిర్వహించారు. రాత్రి అశ్వవాహనంపై శ్రీ జ్వాలానరసింహ స్వామి కొలువుదీర్చి మాడ వీధుల గుండా గ్రామోత్సవం నిర్వహించారు.

## హొళగుంద..ఢణాపురం రోడ్డు మరమ్మత్తుకు గ్రహణం పట్టింది..

**హొళగుంద,మేజర్‌న్యూస్ః** హొళగుంద ఢణాపురం ప్రధాన ఆర్అండ్‌బి రోడ్డు మరమ్మత్తుకు గ్రహణం పట్టింది.అది సూర్య గ్రహణమో..చంద్ర గ్రహణమో..తెలియడంలేదని అయితే ఆ గ్రహణాన్ని విడిపించి రోడ్డును మరమ్మత్తును చేయించే వారేవరని మండల ప్రయాణికులు ఆక్రోశంతో అంటున్న మాటలు ఇవి. ఎందుకంటే హొళగుంద ఆదోనికి వెళ్ళడానికి ప్రధాన మార్గం కావడంతో మండల ప్రజలు ప్రతిరోజు రోడ్డు మార్గంలో రాకపోకాలు చేస్తుంటారు.ఆ రోడ్డు గత 20 ఏళ్ళ నుండి మరమ్మత్తుకు నోచుకోక పెద్ద పెద్ద గుంతలు పడి అధ్వాన్నంగా మారింది.రోడ్డు మార్గంలో నడుస్తున్న ఆదోని డిపో ఆర్టీసీ బస్సులు అటు ఇటు ఊగిసలాడుతూ వెళ్తున్నాయి.బస్సులో ప్రయాణం చేస్తుంటే బ్రతికి ఉండగానే నరకం చూస్తున్నామని ప్రయాణికులు వాపోతున్నారు.హొళగుంద ఢణాపురం వరకు 26 కిలో మీటర్ రోడ్డు మార్గంలో 2 గంటల పాటు ప్రాయాణించే పరిస్థితి ఇక్కడ ఏర్పడింది.కష్టాలు,ఇబ్బందులు ఎదుర్కోంటున్నా పట్టించుకునే నాథడు కరువైయ్యారు.కర్నూల్ జిల్లా కేంద్రానికి 135 కిలో మీటర్ల దూరంలో ఉన్న హొళగుంద మండలాన్ని పట్టించుకునే నాథుడు ఉన్నారా..లేరానని ప్రజలు,ప్రయాణికులు ప్రశ్నిస్తున్నారు.కర్ణాటక సరిహద్దులో ఉన్న మండలం వెనకబడిన మండలంగా పేరు ఉంది.ఆ పేరు శాశ్వతంగా ఉండిపోవాల్సిందేనా.. లేక ఇప్పటికైనా అభివృద్ధి చేసి ఆ పేరును చెరిపేస్తారా అంటు మండల ప్రజలు పాలకులను అధికారులను సూటిగా ప్రశ్నిస్తున్నారు.గత వైసీపీ ప్రభుత్వ హయామంలో హొళగుంద,ఢణాపురం రోడ్డుకు డబల్ రోడ్డు నిర్మాణం చేసేందుకు దాదపు రూ.60 కోట్ల వరకు నిధులను మంజూరు అయ్యాయి.సదరు కాంట్రాక్టర్ ఢణాపురం వైపు నుండి రోడ్డు ఇరువైపులా ఇటాచిలతో తవ్వించి కంకర వేసి రోడ్డు మరమ్మత్తు పనులను చేపట్టారు.అంతలో ఆయనకు ఎమి జరగిందో ఏ సమస్య ఏర్పడిందో ఎమో గానీ రోడ్డు పనులను అర్ధాంతరంగా నిలిపి వేసి అన్ని సర్దుకుని వెళ్లిపోయారు.అప్పటి నుండి ఇప్పటి వరకు రోడ్డు నిర్మాణ పనులను అప్పుడు..ఇప్పుడు చేస్తామంటు పాలకులు అధికారులు కాలాయాపన చేస్తూ వస్తున్నారు.ప్రధాన రోడ్డును మరమ్మత్తులు చేయించాలని మండలంలోని చాలా మంది పాలకులకు, జిల్లా కలెక్టర్‌కు,సబ్ కలెక్టర్‌కు ఆర్అండ్‌బి శాఖా ఉన్నతాధికారులకు వినతిపత్రాలు ఇచ్చుకుంటు వస్తున్నారు.కానీ ఫలితం శూన్యం అయింది.అయినా రోడ్డు నిర్మాణ పనులను ప్రారంభం కాలేకపోతున్నాయి.చివరకి హొళగుంద ఢణాపురం రోడ్డు సమస్యను రాష్ట్ర ముఖ్యమంత్రి నారాచంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకెళ్ళామని అశధికారులు చెప్పుకోస్తున్నారు. అయితే గత ప్రభుత్వం హయామంలో మంజూరైనా పాత నిధులు రద్దు అయ్యాయని కొత్త నిధులు మంజురు కావాలి టెండర్ జరగాలి తరవాత రోడ్డు నిర్మాణ పనులు మొదలవుతాయని అధికారులు కొత్తగా సమాధానం చెబుతున్నారు.ఇంతకి రోడ్డు నిర్మాణ పనులు ఈ ఏడాదికి మొదలు అయేనా అని ప్రజలు,ప్రయాణికిలు నిరుత్సాహానికి గురవుతున్నారు.ఇబ్బందులు ఇప్పట్లో తీరేటట్లుగా లేదని వాపోతున్నారు.అధికార పార్టీలో ప్రాతనిత్యం వహిస్తున్న పాలకులు వెంటనే స్పందించి రోడ్డు దుస్థితి చూసైనా రోడ్డు నిర్మాణానికి నిధులను మంజూరు చెయించి త్వరగా రోడ్డు నిర్మాణ పనులను మొదలు పెట్టేలా కృషి చేయాలని మండల ప్రజలు కోరుతున్నారు.



గత ప్రభుత్వ హయాంలో రోడ్డు ఇరువైపులా చేపట్టిన పనుల దృశ్యం

## ఇళ్ళ నిర్మాణానికి అదనపు నిధులు

**కోవెలకుంట్ల, మేజర్‌న్యూస్ :** కోవెలకుంట్ల మండలంలోని గ్రామీణ గృహ నిర్మాణ లబ్ధిదారులకు అధనపు సహాయం చేస్తున్నట్లు కోవెలకుంట్ల ఎంపీడీవో వర ప్రసాదరావు తెలిపారు. గృహ నిర్మాణాలు చేపట్టే లబ్ధిదారులు ప్రభుత్వం అధనంగా ఆర్థిక సహాయాన్ని బీసీ, ఎస్సీ, ఎస్టీ లబ్ధిదారులకు నిర్మాణ దశలో ఉన్న గృహాలకు, బీసీ, ఎస్సీలకు రూ.50 వేలు, ఎస్టీలకు రూ.75 వేలు, ఎస్టీ చెంచులకు రూ.లక్ష వరకు ప్రభుత్వం అదనంగా అందజేయనున్నట్లు ఎంపీడీవో తెలిపారు. బీసీ, ఎస్సీ, ఎస్టీ లబ్ధిదారులు తమ కుల, ఆదాయ పత్రాలను, భార్య, భర్త ఆధార్ కార్డు, గ్రామీణ లబ్ధిదారులు పోజీషియన్ సర్టిఫికేట్ జీరాక్స్‌లను సంబంధిత సచివాలయాలలో సెక్రటరీ, ఇంజనీరింగ్ అసిస్టెంట్లకు అందజేయాలని సూచించారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీవో తెలిపారు.

# గురుకుల కళాశాల విద్యార్థులకు విషజ్వరాలు..!

- 10 మందికి పైగా అస్వస్థత
- విద్యార్థులను పరామర్శించిన సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్



వైద్యులతో మాట్లాడుతున్న సబ్ కలెక్టర్

**ఎమ్మిగనూరు టౌన్, మేజర్ న్యూస్ :** ఎమ్మిగనూరు మండలం బనవాసి గురుకుల కళాశాలలో విషజ్వరాలతో దాదాపు 10 మంది ఇంటర్మీడియట్ విద్యార్థులు అస్వస్థతకు గురైన సంఘటన బుధవారం చోటు చేసుకుంది. వివరాలు ఇలా ఉన్నాయి కళాశాలలో చదువుతున్న ఇంటర్ విద్యార్థులు సుమారు 10 మందికి పైగా ఒక్కసారి కళ్ళు తిరిగి పడిపోయారు. వారిని హుటాహుటిగా ఎమ్మిగనూరు ప్రభుత్వాసుపత్రికి తరలించి చికిత్స అందిస్తుండగా, మరో 20 మందికి పైగా విద్యార్థులు కూడా అస్వస్థకు గురి కావడంతో వారికి కళాశాలలోనే చికిత్స అందించినట్లు సమాచారం. అయితే గత కొన్ని రోజులుగా ఇంటర్ బోర్డు పరీక్షలు జరుగుతుండగా వాటికోసం రాత్రుల సమయం ఎక్కువ సేపు చదువుకుంటూ ఉండటం మరో ఒక్క కళాశాలలో రేకుల షెడ్డు కావడంతో అ వేడికి అందరూ అస్వస్థతకు గురైనట్టు విద్యార్థినీలు తెలిపారు. అయితే విషయం తెలుసుకున్న ఆదోని సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్ ప్రభుత్వ ఆసుపత్రికి చేరుకొని విద్యార్థులను పరామర్శించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కళాశాలలో విద్యార్థుల జ్వరాలపై విచారణ చేపట్టి నివేదిక సిద్ధం చేస్తామని తెలిపారు. విద్యార్థులకు ఏలాంటి ఇబ్బందులు లేవన్నారు. వారి తల్లిదండ్రులు ఎవరు ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు వారి తల్లిదండ్రులు ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు అయన వెంట ఎమ్మిగనూరు తహసీల్దార్ శేషఫణి ఉన్నారు.

# సెక్షన్ 22ఏ1 భూముల పరిష్కారం పై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి



ఆర్డీవోలు, తహశీల్దార్లతో సమీక్షిస్తున్న కలెక్టర్ రాజకుమారి

**నంద్యాల కల్చరల్, మేజర్‌న్యూస్ :** సెక్షన్ 22ఏ1 భూములు, చుక్కల భూముల పరిష్కారంపై స్వీకరించిన ప్రతి అర్జీని అధ్యయనం చేసి పరిష్కారానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ రాజకుమారి రెవెన్యూ అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో జాయింట్ కలెక్టర్ విష్ణుచరణ్‌తో కలిసి సెక్షన్ 22ఏ1 భములు, చుక్కల భూములు నిషేధిత జాబితాలో నుంచి తొలగింపుపై జిల్లాస్థాయి స్క్రూటిని కమిటీ సమావేశం జరిగింది. నంద్యాల ఆర్డీవో విశ్వనాథ్, డోన్ ఆర్డీవో నరసింహులు, తహశీల్దార్లతో సమీక్షించారు. ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ రాజకుమారి మాట్లాడుతూ సెక్షన్ 22ఏ1 భూములు, చుక్కల భూముల పరిష్కారంపై వచ్చే ప్రతి దరఖాస్తును పరిశీలించి చర్యలు చేపట్టేందుకు శ్రద్ధ తీసుకోవాలన్నారు. జిల్లాలో దీర్ఘకాలికంగా పెండింగ్‌లో ఉన్న సెక్షన్ 22ఏ1 భూములు, చుక్కల భూములను నిషేధిత జాబితాలో తొలగించేందుకు 24 దరఖాస్తులను స్వీకరించాలని ప్రభుత్వ నిబంధనల మేరకు ప్రతి అంశాన్ని పరిశీలించి అర్హులైన వారికి న్యాయం చేసేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. గత నాలుగు సంవత్సరాల నుంచి పెండింగ్‌లో ఉన్న చుక్కల భూములు, సెక్షన్ 22ఏ1 భూములను పరిశీలించి అర్హతను బట్టి నిషేధిత జాబితాలో నుంచి డీనోటిఫై చే సేందుకు చర్యలు తీసుకోవాలని ఆర్డీవోలు, మండల తహశీల్దార్లను కలెక్టర్ ఆదేశించారు.

# ప్రభుత్వ సేవలపై లబ్ధిదారుల్లో సంతృప్తి ఉండాలి

- స్వర్ణాంధ్ర-స్వచ్ఛ ఆంధ్రా కార్యక్రమాలను చిత్తశుద్ధితో నిర్వహించాలి
- కర్నూలు జిల్లా కలెక్టర్ రంజిత్ బాషా





**కర్నూలు, మేజర్‌న్యూస్ ప్రతినిధి :** ప్రభుత్వ సేవలకు సంబంధించి లబ్దిదారుల్లో సంతృప్తి ఉండేవిధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ పి రంజిత్‌భాషా అధికారులకు సూచించారు. బుధవారం కలెక్టరేట్‌లోని కాన్ఫరెన్స్ హాల్‌లో సిఎం అధ్యక్షతన నిర్వహించిన కలెక్టర్ల కాన్ఫరెన్స్‌లో చర్చించిన అంశాలు తీసుకున్న చర్యలపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెవెన్యూ,సర్వే, పౌరసరఫరాలు,ఆసుపత్రులు,దేవాలయాలు, మున్సిపల్ శాఖల్లో అందించే సేవలు,తదితర అంశాల్లో లబ్దిదారుల నుండి ప్రజాభిప్రాయ సేకరణ జరుగుతుందన్నారు. ఆయా శాఖలకు సంబంధించిన పూర్తి వివరాలు తీసుకుని వ్యతిరేకత అంశాల్లో తీసుకున్న చర్యలపై నివేదిక ఇవ్వాలని అధికారులను ఆదేశించారు. స్వర్ణాంధ్ర,స్వచ్ఛ ఆంధ్రా కార్యక్రమాలను చిత్తశుద్ధితో నిర్వహించాలని కోరారు. ఈ నెల 3వ శనివారం అన్ని ప్రభుత్వ,ప్రైవేటు కార్యాలయాలు,విద్యాసంస్థలు,ప్రార్ధన మందిరాలు, ప్రజా రవాణా కేంద్రాలు,ఆసుపత్రులు,వసతి గృహాలు,మార్కెట్‌యార్డులు, రైతుబజార్‌లు, అంగన్‌వాడీలు పారిశ్రామిక సంస్థలలో పరిశుభ్రత చర్యలు చేపట్టాలని ఆదేశాలు జారీ చేశారు. మహిళా సంఘాల సభ్యులు 50 లేదా 100మందితో క్లస్టర్లుగా రూపొందించి వారితో ఓర్వకల్ పారిశ్రామిక పార్కులో ఎంఎస్‌ఎంఈ ఏర్పాటు చేయించాలని ఈ మేరకు డిపిఆర్‌లను వారంలోపు రూపొందించాలన్నారు. వ్యవసాయ శాఖల అనుబంధ శాఖల సమీక్షలో భాగంగా పలు అంశాలపై ఆయన సూచనలు చేశారు. ఈ నెలాఖరున నిర్వహించనున్న కలెక్టర్ల కాన్ఫరెన్స్‌కు ఆయా శాఖలకు సంబంధించిన పూర్తి వివరాలతో సమగ్ర నివేదికను అందచేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ బి నవ్య,అసిస్టెంట్ కలెక్టర్ చల్లా కళ్యాణి, సిపిఓ హిమప్రబాకర్,అన్ని శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# మహిళలకు రక్షణ కల్పించండి

**ఎమ్మిగనూరు, మేజర్‌న్యూస్ ప్రతినిధి :** పట్టణంలో అల్లరి మూకలు వీరంగం ఎక్కువైన కారణంగా మహిళలకు రక్షణ కల్పించాలంటూ ఐపిఓఎల్ నాయకులు చిన్నిప్రసాద్ ఎమ్మిగనూరు పట్టణ సిఐ శ్రీనివాసులుకు వినతి పత్రం అందించారు. బుదవారం అందించిన వినతి పత్రంలో వారు ఎన్ని చట్టాలు వచ్చిన కొందరు వాటిని చుట్టాలుగా చేసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఎమ్మిగనూరు పట్టణంలో ప్రదానంగా కళాశాలల దగ్గర, వీదుల్లో పాదచారులకు చుక్కలు చూపుతున్నారన్నారు. సోగనూరు రోడ్డు, శివన్న నగర్, ప్రాంతాల్లో అల్లరి మూకల చేష్టలు అధికం అయ్యాయన్నారు. దీంతో రోడ్లపై మహిళలు తిరగాలంటే భయబ్రాంతులకు గురి అవుతున్న నేపద్యంలో పోలీసుల చర్యలు తప్పక తీసుకోవాలని కోరారు. మహిళలకు రక్షణ కల్పించకుంటే పోరాటాలకు సిద్ధం అవుతాం అన్నారు. సిఐ శ్రీనివాసులు సానుకూలంగా స్పందించి అసాంఘిక శక్తుల ఆటలు కట్టించడం జరుగుతుందన్నారు.

# యువతను మోసం చేసిన కూటమి ప్రభుత్వం

**– వైసిపి జిల్లా యువజన విభాగం అధ్యక్షులు ఎద్దుల శివారెడ్డి**




యువతతో ర్యాలీగా వస్తున్న ఎద్దుల శివారెడ్డి

**కల్లూరు, మేజర్‌న్యూస్ :** రాష్ట్రంలో యువతను కూటమి ప్రభుత్వం తీవ్రంగా మోసం చేసిందని వైసిపి జిల్లా యువజన విభాగం అధ్యక్షులు ఎద్దుల శివారెడ్డి అన్నారు. బుధవారం వైసిపి 15వ ఆవిర్భావ దినోత్సవం పురస్కరించుకుని ఎద్దుల శివారెడ్డి ఆధ్వర్యంలో యువత పోరు కార్యక్రమం చేపట్టారు. ఈ నేపథ్యంలో రాజ్‌విహార్ నుండి కలెక్టర్ కార్యాలయం వరకు యువతతో ర్యాలీ అనంతరం ధర్నా చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించడంలో పూర్తిగా విఫలమైందన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు అధికారం చేపట్టగానే హామీలు తుంగలో తొక్కారన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం యువత పట్ల చిత్తశుద్ధి ఉంటే త్రైమాసిక కాలంగా ఫీజురీయింబర్స్‌మెంట్ కింద ఇవ్వాల్సిన రూ. 4400కోట్ల బకాయిలు తక్షణమే విడుదల చేయాలన్నారు. యువతకు ఎన్నికల మేనిఫెస్టోలో చెప్పిన విధంగా నిరుద్యోగ యువతకు నెలకు రూ. 3వేలు నిరుద్యోగ భృతి ఇవ్వాలన్నారు. కొత్త మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ ప్రయత్నాలను ఉపసంహరించుకోవాలని అలాగే పేద విద్యార్థులకు వైద్యవిద్య అందుబాటులో ఉంచాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో యువతను చైతన్యం చేసి పోరాటాలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పాణ్యం నియోజకవర్గ యువజన విభాగం అధ్యక్షులు దుర్గా ప్రసాద్,కర్నూలు నియోజకవర్గ యువజన అధ్యక్షులు బాలు, ఎమ్మిగనూరు నియోజకవర్గ యువజన అధ్యక్షులు నజీర్,కోడుమూరు నియోజకవర్గ యువజన అధ్యక్షులు వెంకటేష్,ఆలూరు నియోజకవర్గ యువజన అధ్యక్షులు అశోక్ నాయుడు, పత్తికొండ నియోజకవర్గ యువజన అధ్యక్షులు అశోక్ రెడ్డి, ఆదోని నియోజకవర్గ యువజన అధ్యక్షులు నల్లారెడ్డి, మంత్రాలయం నియోజకవర్గ యువజన అధ్యక్షులు రాజశేఖర్‌రెడ్డి,యువజన విభాగం నాయకులు మధుమోహన్‌రెడ్డి, వీరేష్,సాయి,బోయ శివ,ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# పదవ తరగతి పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలి



విజయవాడ కార్యాలయం నుంచి కలెక్టర్లకు, అధికారులకు సూచనలు ఇస్తున్న ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయానంద్



వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న కలెక్టర్ రాజకుమారి, జాయింట్ కలెక్టర్ విష్ణుచరణ్, విద్యాశాఖాధికారులు

**నంద్యాల కల్చరల్, మేజర్‌న్యూస్ :** పదవ తరగతి పరీక్షల నిర్వహణను పకడ్బందీగా నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయానంద్ అన్ని జిల్లాల కలెక్టర్లను ఆదేశించారు. బుధవారం విజయవాడ కార్యాలయం నుంచి పదవ తరగతి పరీక్షల నిర్వహణ, కలెక్టర్ల కాన్ఫరెన్స్, స్వర్ణాంధ్ర, స్వచ్ఛంధ తదితర అంశాలపై అన్ని జిల్లాల కలెక్టర్లతో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమావేశం నిర్వహించారు. కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి జిల్లా కలెక్టర్ రాజకుమ ఆరి, జాయింట్ కలెక్టర్ విష్ణుచరణ్, డీఆర్వో రామునాయక్, జిల్లా అధికారులు పాల్గొన్నారు. ఈసందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ మార్చి 17వ తేదీ నుంచి 31వ తేదీ వరకు పదవ తరగతి పరీక్షలు నిర్వహిస్తున్నట్లు అందుకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలన్నారు. పరీక్షల నిర్వహణ సమయంలో ఎలాంటి చిన్న పొరపాట్లు జరిగినా సోషల్ మీడియా ద్వారా పెద్ద ఎత్తున ప్రచారం జరిగే అవకాశం ఉన్నందున పొరపాట్లకు తావు లేకుండా పరీక్షలు నిర్వహించాలన్నారు. పరీక్షలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు జిల్లాస్థాయిలో కలెక్టర్, ఎస్పీ సంబంధిత అధికారులతో సమావేశం ఏర్పాటు చేసుకోవాలన్నారు. ఎటువంటి సందేహాలు వాటి నివృత్తి కోసం రాష్ట్రస్థాయిలో కమాండ్ కంట్రోల్ రూం 0866 297454 ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈనెల 24,25 తేదీలలో కలెక్టర్స్ కాన్ఫరెన్స్ నిర్వహించనున్నారని అజెండా అంశాలపై జిలీల్ల కలెక్టర్లు పూర్తి స్థాయిలో అవగాహన కలిగి ఉండాలన్నారు. అదే విధంగా రాష్ట్రంలో ఉన్న జిల్లాలను జోన్ల వారీగా విభజించి జిల్లా, జోనల్ వారిగా ఒక సీనియర్ ఐఎఎస్ అధికారిని ఇన్‌చార్జిగా నియమించడం జరిగిందన్నారు. మూడో శనివారం నిర్వహించే కార్యక్రమంలో స్వర్ణాంధ్ర-స్వచ్ఛ ఆంధ్రలో అన్ని శాఖల సిబ్బంది ఉత్సాహంగా పాల్గొనాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సర్వీసులు, రెవెన్యూ అంశాలపై ప్రజలు సంతృప్తిగా ఉన్నారా లేదా అని పలు మాధ్యమాల ద్వారా ప్రభుత్వం తెలుసుకోవడం జరుగుతుందన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ రాజకుమారి అధికారులతో మాట్లాడుతూ స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా ప్రతి శఖూఖలో ఉన్న కీ పారామీటర్స్ ఎప్పటికప్పుడు లాగిన్‌లో అప్‌లోడ్ చేయాలన్నారు. జిల్లాను తక్కువ ర్యాంకింగ్‌కు తీసుకుని వస్తే సహించే ప్రసక్తే లేదని కలెక్టర్ అధికారులను, స్పెషల్ అధికారులను ఆదేశించారు.